ANDHRA JYOTI, Vijayawada Regd No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 : సంచిక 97 | విజయవాడ, అక్టోబరు 8, 1968 మంగళవారం | 6 పేజీలు : 12 పైసలు

File Copy
Dept. of Information & Public Relations, Hyd. A.P. 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా	పోస్టు ద్వారా
	రు. పై.	రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 114 విజయవాడ-2.

కాఫీని ప్రేమించేవారికి ఒక వరప్రసాదం-
సిరిటోన్
ఇప్పుడు మనోహరమైన కాఫీతో కూడ లభిస్తున్నది!
ఈ అత్యుత్తమ ఆహార పానీయం మీదరికి ఇతర గుణాలతో రోజు సిరిటోన్ (కాఫీ) వాడుతున్నారు.
టిరిటోన్ వుష్కలమైన కాఫీతో కూడ లభిస్తున్నది.

ఇండియాకు అమెరికా సహాయం విషయంలో అనిశ్చిత స్థితి

డిసెంబర్ తరువాతనే నిర్ణయం సాధ్యమని ఢిల్లీకి తిరిగిరాగానే శ్రీ మురార్జీ దేశాయ్ వెల్లడి

స్వంత వనరుల ప్రాతిపదికపైనే నాలుగవ ప్రణాళిక రూపొందించాలని సూచన

భారత సహాయక సంస్థవైఖరి నిరుత్సాహకరంగా లేదని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 7—

ఇండియాకు సహాయం లభ్యంచేసే విషయంలో ఇండియా సహాయక సంస్థలో ఎట్టి "నిరుత్సాహ వైఖరి" లేదని ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ వివరించారు.

ఇండియాకు అమెరికా సహాయం విషయంలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడినదని, ఏ నిర్ణయమైనా డిసెంబర్ తరువాతనే సాధ్యమని శ్రీ మురార్జీ దేశాయ్ వివరించారు.

వాషింగ్టన్ నుంచి నేటి ఉదయం ఇక్కడకు తిరిగివచ్చిన పిదప శ్రీ మురార్జీ దేశాయ్ పాలం విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఈ విషయాన్ని చెప్పారు.

అంతర్జాతీయ అభివృద్ధి సంఘం గాని, లేదా అమెరికా గాని ఇండియాకు తగినంతగా సహాయం చేయగల స్థితిలో లేవని శ్రీ మురార్జీ దేశాయ్ తెలియజేశారు.

వచ్చే అయిదేళ్ళ కాలంలో వర్ధమాన దేశాలకిస్తామని చెప్పిన సహాయం రెట్టింపు చేయబడగలదని ప్రపంచ బ్యాంకు ప్రెసిడెంట్ రాబర్ట్ మెక్ నమారా చేసే వ్యాఖ్యలకు శ్రీ మురార్జీ దృష్టికి ఒక పత్రికా విలేకరి తేగా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు ఇతోధికంగా లభ్యం చేయనున్నప్పటికీ ఇండియాకు లభ్యం చేసే సహాయంలో ఎట్టి మార్పు వుండబోదని శ్రీ మురార్జీ స్పష్టం చేశారు. ఇండియాకు బ్యాంకి నుంచి లభ్యం కాగల సహాయం లోగడ కంటే ఎక్కువగా వుండగలదని ఆయన తెలిపారు.

ఇండియా సహాయక సంస్థ దేశాలు, ముఖ్యంగా అమెరికా ఇండియాకు సహాయం లభ్యం జేసే విషయంలో కొత్త చిక్కులను ఎదుర్కొంటున్నదని వాటిని అధిగమించడానికి వారు ప్రయత్నిస్తున్నారని ప్రెసిడెంట్ జాన్సన్‌తో సహా, అమెరికాలోని ఇతర నాయకులతో కూడా చర్చలు జరిపిన శ్రీ మురార్జీ దేశాయ్ వివరించారు.

ఇండియాకు సహాయం లభ్యంచేసే దేశాలలో అమెరికా అగ్రరాజ్యమని, ప్రెసిడెంట్ పదవికి జరగనున్న ఎన్నికల దృష్ట్యా ఇండియాకు సహాయం చేసే విషయంలో ఎట్టి వాగ్దానం చేయ జాలని స్థితిలో అమెరికా వున్నదని శ్రీ మురార్జీ దేశాయ్ వివరించారు.

ఎన్నికల సంవత్సరంలో కొన్ని పక్షాలు ఉత్సన్నం కావడం సహజమని, అయితే ఈ సంవత్సరం ఎన్నికలు లోగడ వాటికంటే కొంచెం క్లిష్టమైనవని, ఎందుకంటే ఈ పర్యాయం రంగంలో ముగ్గురు అభ్యర్థులున్నారని ఆయన అన్నారు.

రెండవ పి. ఎల్. 480 పథకం క్రింద అమెరికా నుంచి 23 లక్షల టన్నుల ఆహార ధాన్యాల సప్లయిలు లభ్యం కాగల విషయమై ప్రస్తావించి ప్రెసిడెంట్ జాన్సన్‌తో తాము జరిపిన చర్చలలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చినదని. అయితే అమెరికాలో ఎన్నికలు అయ్యేంతవరకు ఈ కోర్కెను ఆమోదించడానికి అమెరికాకు సాధ్యం కాదని శ్రీ మురార్జీ చెప్పారు.

నాలుగవ ప్రణాళికకు లభ్యం కాగల సహాయం అనిశ్చితంగా వున్న దృష్ట్యా స్వంత వనరుల ప్రాతిపదికగా నాలుగవ ప్రణాళికను రూపొందించుకోవడం అవసరమని శ్రీ దేశాయ్ అన్నారు.

ఇండియాకు సహాయం లభ్యంకాగల అవకాశాలు గురించి స్పష్టంగా వివరించాలని ఒక విలేకరి పదేపదే ప్రశ్నించగా, సహాయం విషయమై విమర్శించడం కూడదని శ్రీ మురార్జీ హెచ్చరించారు.

"నా పర్యటన చాలా సుఖంగా జరిగింది. నా కెంతో ఆనందాన్ని కలిగించింది" అని శ్రీ మురార్జీ తన పర్యటన గురించి చెప్పారు.

తాము విదేశ పర్యటనలో వున్నకాలంలో ఇండియాలో అంతర్గత పరిస్థితిని గురించి అభిప్రాయాన్ని వివరిస్తూ, ఇండియాలో ఏమి జరుగుతున్నదో నిర్దిష్టంగా తనకు తెలియదని శ్రీ మురార్జీ వివరించారు.

ఉద్యోగులు 18 వ తేదీన సమ్మె జేసిన తరువాత ఉత్పన్నమైన పరిస్థితుల గురించి నేడు మంత్రివర్గం పరిశీలించనున్నదా అని ప్రశ్నించగా, నేటి మంత్రివర్గం సమావేశం "సాధారణ" మైనదని, ఎందుకంటే ఇటీవల కొంతకాలంలో మంత్రివర్గ సమావేశం జరగలేదని ఆయన అన్నారు.

శ్రీ మురార్జీదేశాయ్‌కి విమానాశ్రయంలో హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్, కార్మిక మంత్రి శ్రీ కె. ఎల్. హాతీ, కమ్యూనికేషన్ల మంత్రి రామ్‌సుభగ్‌సింగ్ పలువురు పార్లమెంటు సభ్యులు స్వాగతం చెప్పారు.

హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటి స్వర్ణోత్సవాలకు రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ ప్రారంభోత్సవం చేశారు

లోకంతీరు

"నన్ను అడ్డగిస్తారేం? నేను మంత్రిని నా కోసమే ఈ సభ"

"అదంతా మాకు తెలీదు సరిగ్గా టైముకు వచ్చినవారినే లోపలికి రానివ్వాలని ఆర్డరు"

చంద్రగోళానికి మానవుని పంపడంలో పోటీ

రష్యాకంటె ముందుగానే అమెరికా విజయాన్ని సాధించవచ్చునని డాక్టర్ పాయిన్ అభిప్రాయం

వాషింగ్టన్, అక్టోబర్ 7—

ఇటీవల సోవియెట్ యూనియన్ కొన్ని విజయాలను సాధించినప్పటికీ దానికంటె ముందుగా అమెరికాయే చంద్రమండలానికి మానవుని పంపవచ్చునని జాతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ నూతన అధిపతి డాక్టర్ థామస్ పాయిన్ సూచించారు

మనుష్యులతో చంద్రమండలాన్ని చేరి భూమిని చేరగల రోదసీ నౌకను ప్రతిష్ఠకాంక్షల దృష్ట్యా అమెరికన్‌లకంటె ముందుగా రష్యన్‌లు ప్రయోగించవచ్చునని, అయితే, చంద్రమండలంమీద మానవుని దింపడానికి తొందరితే తప్ప మనుష్యులతో ఆ గోళం చుట్టూ తిరిగే రోదసి నౌకలను ప్రయోగించడానికి అమెరికా ప్రాధాన్య మివ్వడం లేదని డాక్టర్ పాయిన్ వివరించారు.

ఏజెన్స్ ఫ్రాన్స్-ప్రెస్‌కు ఇచ్చిన ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో డాక్టర్ పాయిన్ మాట్లాడుతూ, చంద్రమండలానికి మానవుని పంపి, తిరిగి రప్పించే లక్ష్యాన్ని అమెరికా 1970 లోగానే చేరుకొనే అవకాశాలు తగినంతగా కానవస్తున్నట్టు తెలిపారు.

డాక్టర్ పాయిన్ ఇంకా ఇలా అన్నారు: "అమెరికాకంటె ముందుగా రష్యా చంద్రమండలానికి మానవుని పంపడం జరిగితే నేను అమిత విస్మితుడను కాగలను."

అమెరికా రోదసీ పరిశోధనా సంస్థ అధిపతిగా డాక్టర్ జేమ్స్ వెబ్ నుంచి రేవు డాక్టర్ పాయిన్ పదవీ బాధ్యతలను స్వీకరించనున్నారు.

మధ్యప్రదేశ్ రాజకీయాలు

సంయుక్త విధాయక్ దళ్‌లో కాంగ్రెసు ఎం. ఎల్. ఎ. చేరిక

రాయపూర్, అక్టోబర్ 7—రాజనపత్యుడు శ్రీ మహేంద్ర బహదూర్ సింగ్ కాంగ్రెసు పార్టీ నుంచి వైదొలగి, మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్‌లో చేరినట్టు ఇరిగేషన్ మంత్రి శ్రీ బ్రిజ్‌లాల్‌వర్మ నిన్న తెలియజేశారు.

శ్రీ బ్రిజ్‌లాల్‌వర్మ సంయుక్త విధాయక్ దళ్‌లో ప్రధాన భాగస్వామి అయిన లోక్‌సేవక్‌దళ్‌కు చీఫ్‌విప్ కూడా.

బీహార్ వరదలలో 200 మంది మృతి: కోసీనదికి అయిదు చోట్ల గండ్లు

అస్సాం, బెంగాల్‌లలో కూడా నదులు పొంగగా వేలాది మందికి నిరాశ్రయం

ప్రజల సహాయానికి హెలికాప్టర్ల వినియోగం

పాట్నా, అక్టోబర్ 7—

దర్భాంగా జిల్లాలో కోసీనదికి అయిదుచోట్ల పెద్ద గండ్లుపడినట్టు నేడిక్కడకు అధికారరీత్యా అందిన వార్తలు తెలుపుతున్నవి

ఈ గండ్లు వెడల్పు 150 అడుగుల నుంచి 500 అడుగుల వరకు వున్నవి. కట్టలుతెగి కోసీనది 150 గ్రామాలను ముంచివేసింది.

సింఘియా, మోధేపూర్, బిరోర్, బేహరా జానాలలోని ఈ గ్రామాలు ఇంతకు ముందెన్నడు వరదదెబ్బకు గురికాలేదు.

కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖ స్టేట్ మంత్రి శ్రీ లలిత్‌నారాయణ్ మిశ్రా నేడు వరదలకు గురయిన ప్రాంతాలను, కోసీ నదికి పడిన గండ్లను విమానంలో పర్యటించి పరిశీలించారు. ఆ ప్రాంతాలలో పరిస్థితి చాలా "విషమంగా" వున్నట్టు మంత్రి శ్రీ మిశ్రా తరువాత పి.టి.ఐ. విలేకరికి తెలియజేశారు.

ఈ అయిదు గండ్లలో నాలుగు నిన్న పడగా, అయిదవది గండి నేటి ఉదయం పడింది. కోసీనది పడమర కట్టపైన ఈ గండ్లు పడినవి. 75 మైళ్ళ పొడవుగల ఈనదికి ఒకమైలు దూరంలోనే ఈఅయిదు గండ్లు పడినవి.

అయితే అదృష్ట వశాత్తు కోసీనదికి వరదలు నేటి ఉదయం కొంచెం తగ్గుముఖం పట్టాయి.

ఆకస్మికంగా, ముంచెత్తుతూ కనీవినీ ఎరుగని రీతిలో కోసీనదికి వచ్చిన వరదలో తందలాది పశువులు కొట్టుకు పోయాయి. అనేక పశువులు కొట్టుకొని పోతుండడం, నేడు మంత్రి శ్రీ మిశ్రా విమానంలో నుంచి చూశారు.

సహర్సాజిల్లా సుపాల్ సబ్-డివిజన్‌లో మొత్తం 13 మంది పిల్లలు వరదలలో గల్లంతు అయినట్టు ప్రజలు తెలియజేశారని మంత్రి శ్రీ మిశ్రా చెప్పారు.

ఇంతవరకు సహర్సా జిల్లాకు పరిమితమైయున్న కోసీనది వరద నీరు ఇప్పుడు సుపాల్ సబ్ డివిజన్‌కు ఉత్తర దిశగా ప్రవహించి, నిర్బురునుంచి అయిదువందల వరదరవు మైళ్ళ ప్రదేశాన్ని ముంచివేసింది.

ఈ ప్రాంతాలలోని గ్రామాలలో పెక్కు

అస్సాంలో వరదల బీభత్సం

దక్షిణసల్మార్(అస్సాం), అక్టోబరు7—

గత వారం రోజులుగా ధారాపాతంగా కురు

(మిగతా 3 వ పేజీలో)

ఝాన్సీ సమీపంలో ముగ్గురు రైలు ప్రయాణీకుల మృతి

ఫుట్‌బోర్డుపై నిలబడగా సిగ్నల్‌పోస్టు డీకొన్నందువలన

న్యూఢిల్లీ, అక్టోబరు 7—ఝాన్సీ సమీపంలోని జఖౌరా స్టేషన్ వద్దగల ఒక సిగ్నల్ స్తంభానికి డీకొన్నందువలన నిన్న పంజాబ్ మెయిల్‌లో ఒక పెట్టె ఫుట్‌బోర్డుపై నిలబడినవారిలో ముగ్గురు మరణించినట్టు, పదకొండుమంది గాయపడినట్టు తెలుస్తున్నది.

ఇక్కడకు అందిన సమాచారాన్ని అనుసరించి గాయపడినవారి నందరిని ఝాన్సీ ఆస్పత్రిలో చేర్చారని, ప్రమాదం జరిగిన ప్రదేశానికి వైద్యబృందం తరలి వెళ్ళినట్టు తెలుస్తున్నది.

"దౌర్జన్య చర్యల విసర్జనకు విద్యార్థులు ప్రతినబూనాలి"

ఉస్మానియా యూనివర్శిటీ స్వర్ణోత్సవ సభలో ఉపాధ్యక్షులు డి. ఎస్. రెడ్డి ఉద్బోధ

హైదరాబాద్, అక్టోబర్ 7—

దౌర్జన్య చర్యలకు పాల్పడబోమని విద్యార్థులు ప్రతిజ్ఞ గైకొనాలని ఉస్మానియా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ డి ఎస్ రెడ్డి సూచించారు.

స్వర్ణోత్సవాల సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల సభలో శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు, యూనివర్శిటీలు దేశం మొత్తం ఒక్కటేనన్న సత్యం విద్యార్థులు గుర్తించాలని కోరారు.

మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు ప్రసంగిస్తూ, విద్యార్థుల రాజ్యాంగం తమకు కల్పిస్తున్న హక్కులను వినియోగించుకోవాలని చెప్పారు. రాజ్యాంగాన్ని జీర్ణంగా తదివి తమకున్న హక్కులను, బాధ్యతలను విద్యార్థులు తెలుసుకోవాలని ఆయన సూచించారు.

హాస్టల్ వగైరా సౌకర్యాలను అభివృద్ధి పరచేందుకు స్వర్ణోత్సవాల కమిటీ నిధులు వసూలు చేయడానికి నిర్ణయించినట్టు స్వర్ణోత్సవాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, రాష్ట్ర రెవిన్యూ మంత్రి అయిన శ్రీ వి. బి రాజు వెల్లడించారు.

అంతకుముందు విద్యార్థి నాయకుడు శ్రీ ప్రబోధ్‌కుమార్ నాయకత్వాన వందమంది విద్యార్థులు క్రమశిక్షణాయుత ప్రవర్తనతో తమ నిశ్చయాన్ని, సంఘీభావాన్ని తెలుపుతూ ఆకర్షణీయమైన ఊరేగింపు జరిపారు.

ఊరేగింపు మధ్యలో కలుసుకున్న శ్రీ డి. ఎస్. రెడ్డి కారు దిగి విద్యార్థులతో కలిసి నడిచారు.

బలహీనమైన వర్గాలవారికి ప్రత్యేక సదుపాయాలు

విధిగా వుండాలని ముఖ్యమంత్రి అభిభాషణ

గుంటూరులో జిల్లా వెనుకబడిన జాతులవారి మహాసభ ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, అక్టోబరు 7—

బలవంతులకు, బలహీనులకు సమానావకాశాలు వుండడం అర్థరహితమని, బలహీన వర్గాలవారికి ప్రత్యేకావకాశాలు విధిగావుండవలెనని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అభిభాషించారు

స్థానిక ఏకా దండయ్యవంతులు హాలులో గుంటూరు జిల్లా వెనుకబడిన జాతులవారి మహాసభను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తూ దేశం ఎన్నోరంగాలలో పీడింపబడుతున్న సమయంలో గాంధి మహాత్ముడు అన్నివర్గాల ప్రజలలోను జ్యోతిని వెలిగించి, అందరిని ఉత్తేజపరచి స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టారని, అది కేవలం రాజకీయ స్వాతంత్ర్యమే అయినా అదే లేకపోతే ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యాలను సాధించుకొనేవారమే కాదని వక్కాణించారు.

సంఘంలో ఆర్థిక, సాంఘిక తారతమ్యాలు ఏవిధంగా ఏర్పడినా, వాటిని సర్దుబాటు చేసికొని, కుల, మత, వర్గరహితమయిన ఒక జాతిగా సంఘటితశక్తిని, సామరస్యాన్ని, ఐకమత్యాన్ని నెలకొల్పుకోవలెనని ఆయన అభిభాషించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: "కులంవల్లకాని, ఆర్థిక, సాంఘిక పరిస్థితులవల్లకాని కొందరు బలహీనులవుతుంటారు, సంఘస్వరూపం ఈ విధంగానే కొనసాగితే బలవంతుడే ముందుకుపోయే అవకాశం వుంటుంది. కనుక, సమాన హక్కులే కాకుండా సమానావకాశాలు కూడా వుండాలి.

"కేవలం సీట్ల రిజర్వేషన్ల వల్లనే అభివృద్ధి పొందలేము. అయితే, ఈ విధానం అవకాశాలను కొంతవరకు పెంచుతూ మవుతుంది. కులాన్నిబట్టి, ధనాన్నిబట్టి సంఘంలో గౌరవం కలగడం దురదృష్టకరం. కేవలం సాంఘికమయిన మార్పు మాత్రమేకాక, ఆర్థికంగా కూడా మార్పురావాలి.

"కులం ప్రాతిపదిక లేకుండా పరిసర వాతావరణాన్ని, ఆర్థిక పరిస్థితులను అనుసరించి ప్రభుత్వం కొన్ని నిర్ణయాలుచేసి కోర్టులలో ఓడిపోయింది. అందుకనే వెనుకబడిన జాతుల కమిషన్‌ను ఏర్పాటుచేశారు.

"కొన్ని శతాబ్దాలక్రితం స్వాతంత్ర్యం పొందిన అమెరికావంటి దేశాలలో సయితం నిన్న మొన్నటివరకు సంఘంలో నీగ్రోలకు స్థానం లేదు. స్వాతంత్ర్యానంతరం మన దేశంలో వెనుకబడిన జాతులవారికి సముచితస్థానం లభించినది. వివిధ వృత్తులవారి కోసం ఏర్పరచిన సహకార సంఘాల ప్రయోజనాన్ని వారు పొందుతారని భావిస్తున్నాము.

"మనం ఆశించినంత త్వరితగతిన కాకపోయినా, సంఘంలో మార్పులు వస్తున్నాయి. అది సమయంలో ఒక వర్గం వారి అభ్యున్నతి మరొక వర్గంవారికి అవరోధం కాకూడదు.

"ఉద్రిక్తతతో సాధించిన అవకాశాలు శాశ్వతంగా వుండవు. సంఘంలో సంఘర్షణకు అవకాశం ఇస్తే, పేదలే దెబ్బతినే అవకాశాలు ప్రస్తుతం వున్నాయి. వెనుకబడిన వర్గాలవారికి ప్రభుత్వం సహాయం ఇతోధికంగా లభించగలదు. వారికి ఉజ్జ్వలమైన భవిష్యత్తు కల్పించవలెననే ప్రభుత్వం నిర్ణయించింది."

ఆయా కులాలకు సంబంధించిన విద్యార్థి వసతి గృహాలలో ఇతర కులాలవారికి సయితం అవకాశాలు కల్పించవలెనని, తద్వారా సామరస్యం పెంపొందుతుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

(మిగతా 2 వ పేజీలో)

నూతన అందాలతార కాదు! మీ అభిమాన • గెయ్యాళి తార శ్రీమతి సూర్యకాంతం కన్నెమిల్లగా నటించింది! చూడండి. నవజ్యోతిచిత్రపు నడమంత్రపుసిరి గొప్పవినోదభరిత చిత్రం!
కాయల నాగేశ్వరరావు KE

ఆంధ్రప్రజలకు చిన్నతేఖ
అందరికీ అభినందనాలు!
100 చిత్రాలకు పైగా నటించిన తర్వాత నేను ప్రప్రథమంగా అక్కినేని నాగేశ్వరరావుగారితో నాట్యాచిత్రానికి
పెళ్ళికాని పిల్లలు
చిత్రంలో
ద్విపాత్రాభినయం చేశాను! ఈ చిత్రం చూసి-నా నటనపై మీ అభిప్రాయం చెప్పండి! ఇట్లు జమున
అక్టోబర్ 12 శుక్రవారం
శ్రీ వెంకటేశ్వర థియేటర్
SUVARNA

ఉస్మానియా విశ్వవిద్యాలయం
స్వర్ణోత్సవాల సందర్భంలో
అక్టోబరు 9 వ తేదీ సాయంత్రం 3-6 గంటల మధ్య జరిగే
సుల్తాన్ బజార్, ఉమెన్స్ కాలేజీ
విద్యార్థినుల ఉత్సవానికి విరివిగా సహాయము చెయ్యండి.

1966 అక్టోబర్ 8 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ విదియ
విదియ: రా॥ 8.02 ఆశ్వని: సా॥ 2.52
వర్జ్యం: సా॥ 1.31 నుంచి 12.15 వరకు
,, రా॥ 1.27 ,, 8.31 ,,

1966 అక్టోబర్ 9 బుధవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ తదియ
తదియ రా॥ 10 02 భరణి సా॥ 5.20
వర్జ్యం: లేదు.

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

గాంధిస్తూపం

మహాత్ముని శాశ్వత స్మృతి చిహ్నాలుగా ఆరు స్తూపాలను దేశంలో నిర్మించాలని గాంధి స్మారక నిధి వారు సంకల్పించారు. వీటిలో మొట్టమొదటిది ఆంధ్రప్రదేశ్‌లో, విజయవాడలో పూర్తికావడం ఆంధ్రులకు గర్వకారణం.

చారిత్రకంగా చూచినా విజయవాడలోని స్తూపానికే మొట్టమొదటగా ఆవిష్కరణోత్సవం జరిగడం ఎంతైనా సముచితంగా వుంది విజయవాడ పట్టణానికి కాంగ్రెసు చరిత్రలో, గాంధీజీ జీవితంలో ముఖ్యస్థానం వున్నది 1921 లో విజయవాడలో జరిగిన ఎ ఐ సి సి సమావేశంతో కాంగ్రెసు చరిత్ర కొత్తమలుపు తిరిగింది కాంగ్రెసు నాయకత్వాన్ని గాంధీజీ స్వీకరించింది ఆ సమావేశంలోనే సహాయ నిరాకరణోద్యమంలో ముఖ్యభాగమైన విదేశీ వస్త్ర బహిష్కరణపై, చరఖా ఉద్యమంపై ముఖ్య తీర్మానాలు జరిగింది ఆ సమావేశంలోనే పట్టణ పౌరులైన శ్రీ పింగళి వెంకయ్యగారు రూపొందించిన త్రివర్ణపతాకాన్ని కాంగ్రెసు అవలంబించింది ఆ సమావేశంలోనే.

అందువల్ల విజయవాడలో గాంధి స్తూపావిష్కరణకు ప్రత్యేక ప్రాధాన్యం కలుగుతున్నది. పట్టణ మధ్యంలోని పర్వతంపై దాన్ని 52 అడుగుల ఎత్తున నిర్మించారు పట్టణంలోని వారికి, వచ్చే పోయేవారికి అది నేత్రపర్వం చేస్తుంది గాంధీజీని ప్రతినిత్యం జ్ఞాపకంచేస్తూ వుంటుంది

స్తూపం నమూనాను రూపొందించిన వ్యక్తి కీర్తిశేషుడు శ్రీ నందలాల్‌బోస్. ఆయన గాంధీజీ ఉద్యమాలతో సన్నిహిత సంబంధంగల దేశభక్తుడు అంతకంటెముఖ్యంగా బెంగాల్‌లో ప్రారంభమైన భారతీయ చిత్రకళా పునరుజ్జీవనోద్యమంలో ప్రముఖపాత్ర వహించిన ప్రసిద్ధ చిత్రకారుడు తాను రూపొందించిన నమూనాల ఆధారంతో నిర్మాణమవుతున్న గాంధిస్తూపాలలో ఒక్కదానినైనా కనులారా చూడకుండా శ్రీనందలాల్‌బోస్ కాలధర్మం చెందడం విచారకరం.

స్తూపం మాత్రమే కాకుండా గాంధిహిల్ సొసైటీవారు, దాని చుట్టూ మరికొన్ని సంస్థల స్థాపనను సంకల్పించడం కూడా ముదావహం ముఖ్యమైనది గాంధి గ్రంథాలయం స్తూప నిర్మాణానికి స్థానికంగా - గుంటూరుజిల్లాలోని రెంటచింతల ప్రాంతంలో-లభించే పాలరాళ్ళను ఉపయోగించారు గ్రంథాలయానికి కూడా గుంటూరుజిల్లాలోని పేరిచర్ల వద్ద లభించే రాతినే ఉపయోగించారు ఇది కూడా చెప్పుకోదగు విశేషం

గాంధి స్తూపాన్ని మొన్న ఆదివారంనాడు రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ ఆవిష్కరించిన సందర్భంలో వక్తలు కొన్ని ముఖ్య సూచనలు చేశారు ముఖ్యంగా స్తూపావిష్కరణతో తమ పని పూర్తిఅయిందని సొసైటీవారు భావించక, దాని నిర్వహణపట్ల విశేష శ్రద్ధ వహించాలని, ఇందుకు రాష్ట్రప్రభుత్వం కూడా తగు సహాయం చేయాలని సూచించారు ఈ సూచన సమంజసమైనదే

ఈ సందర్భంలో నిర్వహణకు సంబంధించిన కొన్ని సూచనలు మేము కూడా చేయగోరుతున్నాము విజయవాడలోగల ముఖ్యాకర్షణలలో ఒకటిగా గాంధి పర్వతం రూపొందబోతున్నది. నిజమే కాని, ఇదే సమయంలో ఎంతో జాగరూకత వహించకపోతే, అది కేవల వినోద కేంద్రంగా, విశ్రాంతి కేంద్రంగా మారిపోయే ప్రమాదం లేకపోలేదు దీని నుంచి గాంధి పర్వతాన్ని, స్తూపప్రాంతాన్ని కాపాడాలి దాన్ని ఒక విజ్ఞాన కేంద్రంగానే పరిగణించి, దాని పావిత్ర్యాన్ని ఇనుమడింపజేయాలి.

ముఖ్యంగా గాంధి గ్రంథాలయంపట్ల, దానిలో చేర్చే గ్రంథాల పట్ల ఎంతో శ్రద్ధ చూపాలి. దాన్ని సాధారణ గ్రంథాలయాలలో ఒకటిగా చూడరాదు డిటెక్టివ్ నవలలకో, ఇతరమైన చౌకబారు పుస్తకాలకో, శృంగార ప్రబంధాలకో దానిలో స్థానమివ్వరాదు

ప్రత్యేకించి గాంధి సాహిత్యానికి—ఆయన వ్రాసిన వాటికి, ఆయన గురించి ఇతరులు వ్రాసిన వాటికి—అక్కడ ప్రముఖస్థానమివ్వాలి. గాంధీజీ గురించి ఆంధ్రప్రదేశ్‌లోని వారేకాక, మరెక్కడివారైనా సరే, పరిశోధనలు చేయదలిస్తే విజయవాడ గాంధి గ్రంథాలయంలో తమకు అట్టి సాహిత్యం యావత్తు లభ్యం కాగలదన్నభావం కలిగించాలి గాంధీజీ సిద్ధాంతాల అవగాహనకు, పరిశోధనకు తోడ్పడగల ఇతర తాత్త్విక, సాంఘిక గ్రంథసముదాయాన్ని కూడా అక్కడ చేర్చాలి

ఇంతేకాదు ఆ ప్రదేశాన్ని పరిశుభ్రంగా వుంచడంతోపాటు ప్రశాంతంగా వుంచాలి కణ్వాశ్రమాన్ని కాళిదాసు "శాంత మిద మాశ్రమ పదమ్" అని ఒక్క వాక్యంలో వర్ణించాడు ఆ విధమైన ఆశ్రమ నిర్మల వాతావరణం గాంధి పర్వతంపై శోభించాలి ఈ దృష్టితో చూస్తే అక్కడ పిల్లల రైల్వేను నెలకొల్పడం ఎంతవరకు సముచితమో గాంధి హిల్ సొసైటీవారు ఆలోచించాలని మా విజ్ఞప్తి నెహ్రూ పార్కుల వంటి వాటిలో ఇట్టి వినోద, విహార, విశ్రాంతి వ్యాసంగాలకు ఔచిత్యం వుండవచ్చు గాని, గాంధీజీ సిద్ధాంతాల అధ్యయనానికి అంకితమైన చోట అవి తగవేమో!

కచ్చాతీవు, పాకిస్తాన్

"కన్యాశుల్కం" నాటకంలో గిరీశం అగ్నిహోత్రావధాన్లుతో "కళ్ళతో చూశాను... ఈ గోడ స్పష్టంగా మీ దాన్లాగే కనబడుతోంది" అంటాడు

పాకిస్తాన్ న్యాయశాఖ మంత్రి ఎస్ ఎం. జాఫర్‌ను గిరీశంతో పోల్చవచ్చు ఆయన ఈమధ్య సింహళం వెళ్లాడు ఆ వెళ్ళడం కచ్చాతీవు మీదుగా విమానంలో వెళ్లాడు పై నుంచి చూడగా అతనికి కచ్చాతీవు అచ్చంగా సింహళానిదే ననిపించిందట నిస్సందేహంగా అది సింహళానిదే నని అతడు గిరీశం వలె "జల్దీ లైగబొడిచి సాక్ష్యం" పలికాడు

కచ్చాతీవు దీవి విషయం ఇండియా, సింహళాల మధ్య వివాదంలోవున్నది నిజానికి అదొక పెద్ద సమస్య కాదు అయినా, దాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించుకొనడానికి ఉభయ దేశాలు యత్నిస్తున్నాయి

ఈలోగా తొందరపడి తన అభిప్రాయం వెల్లడించవలసిన అవసరం పాకిస్తాన్ కేమి వచ్చింది? ఇండియా, సింహళాల మధ్య పుల్లలు పెట్టి, వివాదాన్ని రెచ్చకొట్టాలని దాని ఉద్దేశమా? ఈ విషయమై పాకిస్తాన్ అభిప్రాయాన్నిగాని మధ్యవర్తిత్వాన్ని గాని ఎవ్వరూ కోరలేదు పిలవని పేరంటానికి వెళ్ళినట్టు అడగని సలహాను పాకిస్తాన్ మంత్రి ఎందుకు ఇచ్చినట్టు?

విమానంలోపోతూ అతడు ఆ దీవిని చూచాడు భౌగోళికంగా అది సింహళానికి చెందినదేనని అతడు అభిప్రాయపడ్డాడు

భౌగోళికంగా మాత్రమే చూస్తే కొన్ని ప్రాంతాలు వాటి మాతృ దేశాలకు చెందినవిగా కనిపించవు అలాస్కా కెనడాకు చెందినట్టు కనిపించదా? ఇంతెందుకు? పశ్చిమ బెంగాల్, అస్సాంల మధ్య వున్న తూర్పు పాకిస్తాన్ ఇండియాలో భాగమైనట్టు కనిపించదా? భౌగోళికంగా అది ఇండియాకు చెందినట్టు విమానంలో నుంచి చూడకుండానే, మ్యాపులో చూచినా అనిపించదా?

ఇండియాపై ఏదో విధంగా దుష్ప్రచారం చేయడం పాకిస్తాన్ ఉద్దేశం ఇండియాకు ఇతర దేశాలతో ఏ స్వల్ప విభేదం వచ్చినా అవతలి దేశాన్ని సమర్థించడం పాకిస్తాన్ తన విధానంగా పెట్టుకుంది చైనాతో ఇండియాకు సరిహద్దు వివాదం రాగా పాకిస్తాన్ వెనుకముందు చూడకుండా చైనాను సమర్థించింది ఇప్పుడు అసలు సమస్యను చారిత్రకంగా అర్థంచేసుకొనడానికి ఎట్టి యత్నం చేయకుండానే కచ్చాతీవుపై సింహళాన్ని సమర్థిస్తున్నది

తాను సింహళానికి అతిథిగా వచ్చినందున పాకిస్తాన్ మంత్రి ఇండో-పాక్ విభేదాల విషయాన్ని ప్రస్తావించడానికి నిరాకరించాడు. ఇదే సమయోచిత జ్ఞానాన్ని కచ్చాతీవు సమస్యపై కూడా అతడు ప్రదర్శించివుంటే బాగుండేది కాదా?

పశ్చిమ బెంగాల్‌లో మరొక "పాకిస్తాన్" సృష్టి

శ్రీ

జి. సి. కొండయ్య

భారత స్వాతంత్ర్యానికి, దేశ సమైక్యతకు దేశాన్ని పాకిస్తాన్, భారత దేశంగా విభజించబడడం తోడ్పడుతుందనుకున్నారు. భారతదేశ స్వాతంత్ర్యోద్యమాన్ని విచ్ఛిన్నం చేసి స్వాతంత్ర్యాన్నే వాయిదా వేయడానికి దేశంలో మత ప్రాంతీయ తత్వాన్ని ఎలా వినియోగించుకున్నారో ఇప్పుడు దేశ భద్రతకు, దేశ సమైక్యతకు పునరావిర్భవించే వద్దతిలో ఎక్కడి కక్కడ ఎవరికి వారు స్వాతంత్ర్యం కావాలని, అధివేశ స్వాతంత్ర్యం కావాలని కోరడంతో సరిపెట్టక నాగ, ఫీజో, కొండజాతులు చైనా, పాకిస్తాన్ ఆయుధ సహాయంతో గెరిల్లా యుద్ధాన్నే ప్రారంభించడం రహస్యం కాదు. తుదకు అయిదు వేల మంది వున్న కొండజాతివారు మణిపూర్‌లో స్వాతంత్ర్యం కావాలని కోరుతున్నారంటే విచిత్రంగా వినిపించవచ్చునేమోగాని ఈ విచ్ఛిన్నకర కోర్కెలు, ఉద్యమాల వెనుకవున్న మన స్తత్వం, రాజకీయ కుట్ర మాత్రం అతి విషపూరితమైంది.

నాగ, మిజో జాతులు ప్రత్యేకమైనవని. కావున వాటికి స్వాతంత్ర్యం యివ్వాలని వాదిస్తూ వత్తాసు పలికే రాజకీయ పార్టీలు దేశంలో వున్నాయి. ఇట్టి విచ్ఛిన్నకర తత్వాలు, ఉద్యమాలు, భారతదేశం మొత్తంమీద కొండ జాతులకు ప్రాకినా ఆశ్చర్యం లేదు, ఇప్పటికిప్పుడే అఖిల భారత కొండ జాతుల సమాఖ్య అంటూ ఒకటి ఏర్పడడం గమనార్హం. కాని, స్వాతంత్ర్యం పేరుతో లేవనెత్తబడుతున్న ఇట్టి ఉద్యమాలు క్రమంగా గెరిల్లా విధ్వంస చర్యలుగా రూపొందితే శత్రు దేశాలతో సంబంధానికి తావ్రయ ఎడబడేకాక ఈ పద్ధంసకాండకు తలపెట్టబడిన ప్రాంతాలు దేశ రక్షణ దృష్ట్యా అతి కీలకమైనవి కావడం గమనార్హం.

డార్జిలింగ్ జిల్లాకు అధివేశ స్వాతంత్ర్యం కావాలని ఏనాడూ ఆ ప్రాంతీయులు కోరకపోయినా రానున్న బెంగాలు మధ్యంతరపు ఎన్నికలలో ఐక్య సంఘటనగా తయారైన ప్రతిపక్షాలన్నిటి ఎన్నికల ప్రణాళికలో ఇది ప్రధానాంశమైనది. పశ్చిమ బెంగాలలో వున్న కొండజాతి ప్రజల ఓట్లను అక్షుంధదానికి ఇదొక ఎత్తుగడకావచ్చు. కాని, ఐక్య సంఘటనలో ఈ వినాదాన్ని లేవనెత్తిన రాజకీయ పార్టీలు, వాటి రాజకీయాలు. డార్జిలింగ్ వున్న కీలక ప్రాంతాన్ని పరిశీలిస్తే దీనిలోతుపాతులు తెలుసుకొనడం కష్టంకానేరదు,

పశ్చిమ బెంగాలులో నున్న ఈ జిల్లా భూటాన్, సిక్కిం, నేపాల్, తూర్పు పాకిస్తాన్‌కు సరిహద్దు మాత్రమే కాక కూడలిలో వుంది ఈ మధ్య ప్రసిద్ధి చెందిన నక్సల్‌బరీ ప్రాంతం ఇందులోనే వున్నది, భారతదేశానికి. అస్సాంకు రైల్వే సంబంధం ఈ ప్రాంతంనుంచే ఇటీవల వేయబడింది. మొత్తం నేపా,అస్సాం. నాగప్రాంతం మధ్యవేయబడివుంది. మొత్తం నేపా అస్సాం, నాగ మిజో, త్రిపుర, మణిపూర్‌లకు సైనిక, రవాణా సంబంధాలను కలిగిస్తున్నది. కూడా ఈ రైలు మార్గమే. ఇది మినహాయిస్తే మిగిలింది ఆకాశ సంబంధమే. అంతే కాదు. శత్రుదేశాలైన పాకిస్తాన్, చైనాలకుకూడలిలో ఇది వుంది చైనా సరిహద్దుకు, తూర్పుపాకిస్తాన్‌కు వున్న సన్నటి భూభాగం ఈ ప్రాంతంలోనే వుంది. ఒక ప్రాంతంలో 60 మైళ్ళు, మరొకచోట 24 మైళ్ళు మాత్రమే భారత భూభాగం వుంది. ఇదికాస్తా స్వాధీనం చేసుకోగలిగితే చైనా, తూర్పు పాకిస్తాన్‌కు భూసంబంధం ఏర్పడుతుంది. అప్పుడు చైనా మారణ శకటాల శబ్దం హిమాలయ కొండలలో కాక బీహార్, ఉత్తరప్రదేశ్, బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో వినిపిస్తాయి. కావున, దేశరక్షణదృష్ట్యా డార్జిలింగ్ ఎంతకీలకమైనదో అర్థంచేసుకొనడానికి పైక్లుప్తవీకరణ చాలు.

ఇట్టి విచ్ఛిన్నకర కోరికను నెరవేర్చుకొనడానికి చరిత్రలో మరుగైపోయిన సంఘటనలను ఉదహరించి డార్జిలింగ్ ప్రాంతం భారత భూభాగం కాదని నిక్కిం మహారాజు ఈస్టిండియా కంపెనీకి ఈ ప్రాంతంను కానుకగా ఇవ్వడం మూలాన ఇది భారతదేశంలో కలిసిపోయింది. కావున దీనిని ప్రత్యేక అధివేశ స్వాతంత్ర్య దేశంగా ఏకటం దానినే వాదనను లేవనెత్తారు. అస్సాంలో కొండజాతులకు అధివేశ ఏర్పాటైనా హక్కు యిచ్చి ప్రత్యేక రాష్ట్రంగా చేసినప్పుడు డార్జిలింగ్‌కు ఎందుకు స్వతంత్రం యివ్వకూడదని ప్రశ్నిస్తున్నారు. డార్జిలింగ్‌కు ప్రత్యేక ప్రతిపత్తి వచ్చినా, రాకున్నా ఇది సిక్కింలో భాగిస్వామిగా వున్నది కావున సిక్కింకే చెందాలనే ప్రత్యేక తత్వం సిక్కింలో తలఎత్తడానికి వీరి ఎయత్నాలు సాక్ష్యమై కూర్చొనవచ్చు. భారత ప్రభుత్వం మిత్ర దేశమైన సిక్కిం మధ్య అసూహ్యమైన వైరుధ్యాన్నిసృష్టించడానికి ఈ సమస్య కారణం కావచ్చు. బహుశా అందుకే ఇదివుద్దేశించబడిందేమో!!

"డార్జిలింగ్‌కు ప్రత్యేక ప్రతిపత్తి నివ్వడానికి భారత రాజ్యాంగం అంగీకరించదు కావున రాజ్యాంగానికి సవరణను తెచ్చి డార్జిలింగ్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కలుగ చేస్తాము" అని ఐక్యసంఘటన ఎన్నికల ప్రణాళికలో చెప్పబడింది. డార్జిలింగ్ అంతటా అప్పుడే మున్ముర మైన ప్రచారం ప్రారంభమైంది. ఈ సూత్రం అతివాద కమ్యూనిస్టుల ప్రోద్బలంతో లేవనెత్తబడినా ఫ్రంట్‌లో వున్న కమ్యూనిస్టేతర పార్టీలన్నీ ఈవిచ్ఛిన్నకర వ్యవహారానికి అంగీకరించడం విచిత్రం.

ఈ సూచనను ఎదిరించారా కొండజాతి ఓట్లు పడవేమో. అంతా కలిస్తేనే కాంగ్రెసును ఓడించడం అంతతమాత్రం కావున ఈ సమస్యతో కమ్యూనిస్టులతో విడివడితే ఒంటరియై చిన్నపార్టీలు చితికిపోవచ్చు కావున కమ్యూనిస్టులు యేనినాదం చేపట్టినా దానికి తాళం వేయడం మినహా ఈ పార్టీలు యేమీ చేయలేకపోవడం జరుగుతున్నది. ఈ బలహీనత కమ్యూనిస్టులకు తెలుసు కాబట్టి ఈ సూత్రానికి అందరినీ లొంగదీయడం సులువైన సంగతని వారు తెలుసుకున్నారు. ఈ కారణం వల్ల ఫ్రంట్‌లోవున్న ఘూర్ఖాలీగ్ నాయకుడు, ఫ్రంట్ మాజీ మంత్రి శ్రీ దియో ప్రకాశ్ రాయ్ "ఈ ప్రతిపాదన అనవసరంగా కొండజాతుల మధ్య ఇతర సామాన్య ప్రజల మధ్య అనర్థదాయకమైన సంఘర్షణను సృష్టిస్తుంది." అని వ్యక్తిగత సంభాషణలో చెప్పడం మినహా ఇంకేమీ చేయలేని పరిస్థితిలోపడ్డాడు.

ప్రాంతీయ కొండజాతి ప్రత్యేక తత్వం రెచ్చగొట్టడంతో అదీ ఎన్నికల ముందు కాంగ్రెసు పరిస్థితి అయోమయం అయినట్టు కనిపిస్తున్నది

1967 ఎన్నికలలో డార్జిలింగ్ ప్రాంతంలో అయిదుగురు శాసనసభ్యులు ఎన్నికైనారు. అందులో ముగ్గురు కాంగ్రెసు, ఇద్దరు ఘూర్ఖాలీగ్ వారు ఎన్నికైనారు. 1962 ఎన్నికలలో ఈ ప్రాంతానికి తొమ్మిది స్థానాలు వుండేవి, ఘూర్ఖాలీగ్ నాలుగు, కాంగ్రెసు నాలుగు, కమ్యూనిస్టుపార్టీ ఒకటి గెలుచుకున్నారు 1967 ఎన్నికల తర్వాత ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడడం, అందులో ఘూర్ఖాలీగ్ నాయకుడు మంత్రి కావడంవలన ఈ ప్రాంతంలోవున్న నేపాలీయులు [ఈ జాతివారు అక్కడ ఎక్కువ సంఖ్యలో వున్నారు] సంతృప్తిపడినారు.

కాని, నక్సల్‌బరీ పోరాటం పేరుతో కమ్యూనిస్టులు ఈ ప్రాంతాన్ని భయకంపితం చేయడంతో ఘూర్ఖాలీగ్ దాని నాయకుడైన మంత్రి విధ్వంస పోరాటాన్ని బహిరంగంగానే ఖండించడం జరిగింది. కొండజాతులకు ప్రత్యేక డార్జిలింగ్ దేశం అనే వినాదం ఇక్కడవున్న ఘూర్ఖాప్రజలను ఆందోళనపెట్టింది బహుశా ఈ కారణంవల్లనేమో, వున్న అయిదు స్థానాలలో ఘూర్ఖాలీగ్ నాలుగు శాసనసభ స్థానాలు కేటాయించినట్టు రాజకీయ ఎరికలు కులు భావిస్తున్నారు.

ఈ ప్రాంతంలోనే కాకుండా మొత్తం సరిహద్దు జిల్లాలన్నిటిలోను ఈ వినాదం కొండజాతులలో విచ్ఛిన్నకర మన స్తత్వం లేవనెత్తుతుంది. నిజానికి కొండప్రాంత ప్రజలలో బలమైన శక్తిగా వుండిన కాంగ్రెసు బలాన్ని కుదించివేయడమేకాక కాంగ్రెసు సంస్థలో గణనీయమైన సంఖ్యలో వున్న కొండజాతి కాంగ్రెసువారి ని కాంగ్రెసునే రెచ్చగొట్టడానికి కూడా ఈ సూచనలు చేసినట్టు భావిస్తున్నారు. ఎన్నికలు ఇతర చట్టసమ్మత విషయాలలో పరిణామం ఎలావున్నా, ఏమైనా దేశ రక్షణకు దేశ భద్రతకు ఇది క్లిష్ట సమస్యగా. పుట్టున్నమయితే మాత్రం భవిష్యత్ భారతదేశం ఇంకా విద్రోహాన్ని క్షమించనేరదు. ఈ ప్రాంతానికి సమీపంలో వున్న కూచబీహార్‌లను, రాంచీలను, అధివాసులు తమకు కూడా ప్రత్యేక ప్రతిపత్తి కావాలనే వుద్యమాన్ని ఇప్పటికే ప్రారంభించడం, ఇది అవకాశంగా తీసుకొని కొన్ని రాజకీయపార్టీలు ఈ విచ్ఛిన్నకర వుద్యమాలకు ప్రమాదకరమైన రాజకీయరూపం తగిలించడం గమనార్హం. ఈ పరిస్థితి ఎలా అంతమౌతుందో చెప్పలేము కాని దేశం ఆర్థికంగా, రాజకీయంగా అస్థిమితమైన పరిస్థితిలో పడినప్పుడు సరిహద్దులచుట్టూ చైనా, పాకిస్తాన్ సంయుక్త కుట్ర ఇట్టి విద్రోహ వుద్యమాలను వినియోగించుకొనడానికి సర్వయత్నాలు సాగిస్తున్నప్పుడు సహితం అధికార పెనుగులాట ఓట్ల పెనుగులాటలలో తగుల్కొన్న కొన్ని జాతీయ ప్రజాస్వామ్య పక్షాలు, సయితం ఈ పరిణామంలో దాగివున్న ప్రమాదాన్ని గుర్తించకపోవడం శోచనీయం.

వెనుకబడిన వర్గాల మహాసభ

(1 వ పేజీ తరువాయి)

సభకు శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్షత వహించారు.

శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు:

రాజకీయ రంగాలలో కొన్ని ధోరణులు ఏ మార్గానికి పోగలవోనని ఆందోళనగా వుంది. వర్గ ధోరణి దేశానికి ప్రమాదం. విద్యా సంస్థలలో, ఉద్యోగాలలో వెనుకబడిన తరగతులవారికి ప్రత్యేక స్థానాలు కేటాయించాలని కోరడం సమంజసం కాదు. దీనివల్ల అభివృద్ధి సాధించలేము. ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయంలోని లోపం వల్లనే కోర్టులో ఓడిపోవడం జరిగింది. కాని రాజ్యాంగంలో ఏ లోపం లేదు.

శ్రేయో రాజ్య స్థాపనకు కంకణం కట్టుకొని, దానిని అమలుపరచడానికి కృషిచేసి, దేశ సమైక్యతకు దోహదం చేయాలి.

ఈ సంఘాల స్వరూప స్వభావాలు, కార్యక్రమాలు మారాలి. ఇవి ఏ రాజకీయ సంస్థలకు అనుబంధం కారాదు.

జనసంబంధ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రసంగిస్తూ, సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా వెనుకబడిన జాతుల కమిషన్ ఏర్పాటుచేయడం జరిగింది. రాజ్యాంగ చట్టంలో ఏమున్నా వెనుకబడిన వారిని గుర్తించి, ప్రత్యేక సౌకర్యాలు కలిగించాలి.

"మైసూరు ప్రభుత్వం వెనుకబడిన వారికి మంచి ఏర్పాటు చేసింది. హైకోర్టు కాని, సుప్రీం కోర్టుకాని ఏమీ చేయలేవు. మన సమాజం కులాల ప్రాతిపదికపైన ఏర్పడింది.

కులమతాలు ఉండాలనడం తప్పు కాదు. ద్వేషాన్ని కలిగించి, కులతత్వాన్ని రెచ్చగొట్టరాదుకాని మంచితనాన్ని దృష్టిలో వుంచుకొని, బలహీనులకు ప్రత్యేక సౌకర్యాలు కలిగించడం చెడుపుకాదు.

వెనుకబడిన జాతులవారికి ప్రత్యేక స్థానాలు లేకపోతే ఇంకా అధ్వాన్నస్థితిలో వుండేవారు.

శ్రీయుతులు వేముల కూర్మయ్య, అక్కల కోటయ్య ఎర్రుతులు ప్రసంగించారు.

శ్రీ దాలిపర్తి శేషయ్య స్వాగతం చెప్పారు.

శ్రీ అడివి హనుమంతరావు ముఖ్యమంత్రికి సన్మాన పత్రం సమర్పించారు.

గుంటూరు జిల్లా వెనుకబడిన జాతుల కాంగ్రెసు ఏర్పడింది

దీనికి అధ్యక్షులుగా శ్రీ అనగాని భగవంతరావు, ఉపాధ్యక్షులు శ్రీ బదరవాడ సుబ్బారావు శ్రీ దాలిపర్తి శేషయ్య, శ్రీ గురుమూర్తి శ్రీ అడివి హనుమంతరావు, సంయుక్తకార్యదర్శి శ్రీ ప్రగడ లక్ష్మయ్య దాసరి పూర్ణచంద్రరావు కోశాధికారిగా శ్రీ ఎమిడి శ్రీరాములు ఎన్నికైనారు.

ప్రపంచ సమస్యలపై రస్క్, గ్రోమికోల మధ్య సుదీర్ఘమైన చర్చలు

న్యూయార్క్, అక్టోబరు 7—

సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో, అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌ల మధ్య ప్రధానమైన ప్రపంచ సమస్యలపై నిన్న రాత్రి ఇక్కడ మూడు గంటలకు పైగా సంభాషణలు జరిగాయి

వారిరువురు ఒక విందు సందర్భంలో సమావేశమైనారు.

వారు వియత్నాం, మధ్య ఆసియా, నిరాయుధీకరణ యూరప్ భద్రతా సమస్యల గురించి చర్చించారు.

శ్రీ గ్రోమికో ఈ సమావేశం అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తమ చర్చలు ప్రయోజనదాయకమైనవని అభివర్ణించారు.

ఏ సమస్యపైనా ఒప్పందం జరగలేదని అయితే, అమెరికా సోవియెట్ నాయకుల మధ్య సమావేశం వల్ల ఎన్నడు అభివృద్ధి జరగలేదని శ్రీ గ్రోమికో పేర్కొన్నారు.

శ్రీ రస్క్ ఈ విందును ఏర్పాటు చేశారు. అమెరికా, సోవియెట్ నాయకులిరువురు జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనే నిమిత్తం న్యూయార్క్ వచ్చారు.

సమితి సోవియెట్ ప్రతినిధివర్గం కార్యాలయంలో బుధవారం రాత్రి అమెరికా, సోవియెట్ విదేశాంగమంత్రులు కలుసుకొని, ఒక అరగంటసేపు చర్చించారు.

"ఆగ్నేయ ఆసియాను అమెరికా త్యజించబోదు"

వచ్చే నెలలో ప్రెసిడెంట్‌గా ఎవరు ఎన్నిక అయినప్పటికీ ఆగ్నేయ ఆసియాను అమెరికా పరిత్యజించబోదని విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఉత్తర వియత్నాం వారు ఈ విషయమై ఏమైనా అనుమానాలకు తావిస్తున్న పక్షంలో వారు తీవ్రమైన తప్పిదం చేయడమే కాగలదని ఒకగంట పాటు జరిగిన పెలిషిప్ ఇంటర్వ్యూలో శ్రీ రస్క్ హెచ్చరించారు

హానోయ్ శాంతిని కోరి, తగు చర్యను గైకొనని పక్షంలో ఉత్తర వియత్నాంపై విమాన దాడులను అమెరికా విరమించబోదని శ్రీ రస్క్ పునరుద్ఘాటించారు.

శ్రీ రస్క్ ఇంకా ఇలా అన్నారు:— "మేము విమానదాడులను నిలిపివేస్తే ఏమి జరుగుతుందో మాకు ఎవ్వరూ చెప్పజాలరు. శాంతికి దోహదకారం కాగలిగినప్పుడే అట్టి చర్యను మేము తీసికొనగలము. హానోయ్ నుంచి మాకు సమాధానం రావాలి. ఇంత వరకు అట్టి దేమీ మాకు అందలేదు."

కచ్చాతీవు దీవి సింహళంలో అంతర్భాగమట

పాకిస్తాన్ న్యాయమంత్రి అసందర్భ ప్రలాపాలు

కొలంబో, అక్టోబర్ 7 — బురాన్ 1400 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ వారంలో సింహళం సందర్శించిన పాకిస్తాన్ న్యాయశాఖ మంత్రి శ్రీ ఎస్ ఎం. జాఫర్ నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ సింహళం పై మానిక దీవానికి చెందిన విమానంతో తాను నిన్న కచ్చాతీవు దీవి పైగా ప్రయాణించినట్టు చెప్పారు,

ఈ పత్రికాగోష్ఠికి సలుగురు విలేకరులు మాత్రమే హాజరయ్యారు. విదేశీ పత్రికా ప్రతినిధులను ఆహ్వానించలేదు.

కచ్చాతీవుదీవి స్వాభావిక పరిస్థితి, భౌగోళిక స్వరూపాన్నిబట్టి పరిశీలిస్తే "అది "నిస్సందేహంగా సింహళంలో ఒక భాగమని" పాకిస్తాన్ మంత్రి చెప్పారు.

కచ్చాతీవుదీవి రాజ్యాంగరీత్యా, న్యాయశాస్త్రరీత్యా సింహళానికి చెందినదేనని ఆయన అన్నారు.

బొరంగాబాద్, అక్టోబరు 7— ఇక్కడకు సుమారు ముప్పయి మైళ్ళ దూరంలోఉన్న ఒక గ్రామంలో రెండు పక్షాలుమధ్య మొన్న జరిగిన కొట్లాటలో ఒకరు చనిపోయినట్టు, సుమారు పన్నెండుమంది గాయపడినట్టు ఇక్కడకు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనెట్ సమావేశం

సిండికేట్ అధికారాలపై తీవ్ర చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 7— ప్రైవేటు అభ్యర్థులుగా ఎరికలకు కూర్చునే ఉపాధ్యాయులకు అదనపు రెండు ఫీజులు మినహాయించాలని సెనెట్ చేసిన తీర్మానాన్ని సిండికేట్ నిరాకరించిన విషయంపై మొన్న ఇక్కడ జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనెట్ సమావేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది సమావేశానికి ప్రొఫెసర్ అబీద్‌అలీ అధ్యక్షత వహించారు.

శ్రీ వి. వి. రాఘవాచారి ప్రసంగిస్తూ, సెనెట్ ఆమోదించిన తీర్మానాన్ని నిరాకరించే అధికారం సిండికేట్‌కు లేదని చెప్పారు.

శ్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, సిండికేట్ పునఃపరిశీలనకు మొత్తం ఉత్తర ప్రత్యుత్తరాలను, తీర్మానాన్ని తిరిగి పంపించాలని సూచించారు.

డాక్టర్ మధూర్ ప్రసంగిస్తూ, సెనెట్ ఆమోదించిన తీర్మానాలను సిండికేట్ అమలు జరపాలని, అంతేగాని సెనెట్ చేసిన విషయాలపై తీర్పు చెప్పడానికి అది లేదని అన్నారు.

శ్రీ నీలారామ్‌రెడ్డి కూడా ప్రసంగించారు.

చర్చ అనంతరం, మొత్తం సమస్యను పునఃపరిశీలనచేసి అమలు జరిపేందుకు సిండికేట్‌కు పంపిస్తూ ఒక తీర్మానాన్ని సమావేశంలో ఆమోదించారు.

ఆయుర్వేదం, యునాని శాఖలకు ప్రత్యేక పాకల్టీవిపీర్పాటు చేయడానికి సెనెట్ నిర్ణయించింది.

శ్రీ సత్యనారాయణాచార్యులు స్వర్ణపతకం, డాక్టర్ టి. లక్ష్మీనారాయణ స్వర్ణపతకం సంస్కృతానికి స్వర్ణపతకం ఏర్పాటుకు సెనెట్ ఆమోదించింది

విశ్వవిద్యాలయ 1964-65, 1965-66, సంవత్సర ఆడిట్ నివేదికను ఎరికలకు సెనెట్ నిరాకరించింది. విశ్వవిద్యాలయం పరిపాలన విషయంలో జరిగిన అనేక అవకతవకలకు సమాధానం వచ్చే సెనెట్ సమావేశం లోపల సమర్పించాలని విశ్వవిద్యాలయాధిక

బొగ్గు ప్రాతిపదికపై ఎరువుల ప్రాజెక్టు

కొత్తగూడెంలో నిర్మించే ప్రతిపాదనకు భారత ఫెర్టిలైజర్ సంస్థ ఆమోదం

హైదరాబాద్, అక్టోబర్ 7—

కొత్తగూడెంలో బొగ్గు ప్రాతిపదికగా నిర్మించ తలపెట్టిన ఎరువుల ప్రాజక్టు నివేదికను భారత ఫెర్టిలైజర్ సంస్థ ఆమోదించినట్టు ఇక్కడ అధికారికంగా తెలిసింది.

ఆ ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం ముందున్నది. ఈ ప్రాజక్టుకు కావలసిన విదేశీ మారక ద్రవ్యం అనుమతి కూడా లభించింది.

విశాఖపట్నం వద్ద నాప్తా, అమోనియా ప్రాతిపదికపై ఎరువుల ప్రాజక్టు నిర్మాణానికి రెండు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం బలపర్చింది.

ప్రతిపాదనలను ఆమోదించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టయితే ఈ మూడు రకాల ముడిసరకుల ప్రాతిపదికపై నిర్మించే వాటిలో దేనినైనా కేంద్రం ఆమోదించక తప్పదు.

హైదరాబాద్ వద్ద ట్రాక్టర్ల ఫ్యాక్టరీ

ప్రైవేటు రంగంలో హైదరాబాద్ వద్ద ట్రాక్టర్ ఫ్యాక్టరీ నిర్మాణ ప్రతిపాదనను వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆమోదించింది. పరిశ్రమల మంత్రిత్వ శాఖ యీ ప్రతిపాదనను ఇప్పుడు పరిశీలిస్తున్నది.

తెలుగు కవుల సమ్మేళనం

హైదరాబాద్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 7— ఉస్మానియా విశ్వ విద్యాలయ స్వర్ణోత్సవాల సందర్భంగా తెలుగు కవుల సమావేశం నేటి సాయంత్రం ఇక్కడ విశ్వవిద్యాలయ ఆవరణలోని టాగోర్ ఆడిటోరియంలో జరిగింది.

కవి సమ్మేళనానికి శ్రీ గడయారం వెంకటశేష శాస్త్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశంలో అన్నిరకాల భావాలకు చెందిన కవులు పాల్గొనడం విశేషమని ఆయన అన్నారు.

ఏ భావానికి చెందిన కవిత్వాన్నైనా ప్రజలు ప్రేమిస్తారని, ఉన్నతమైన కవిత్వం ద్వేషం నుంచిగాక, ప్రేమ నుంచి అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు.

ఈ సమ్మేళనానికి శ్రీ రాయప్రోలు సుబ్బారావు అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ డాక్టర్ సి. నారాయణరెడ్డి, దాశరథి, వనమామలై వరదాచార్యులు, బోయి భీమన్న, కాళోజీ నారాయణరావు, దివాకర్ల వెంకటావధాని, జంధ్యాల పాపయ్య శాస్త్రి, ముదిగొండ వీరభద్రశర్మ, గుంటూరు శేషేంద్రశర్మ, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, ఉత్పల సత్యనారాయణాచార్యులు సమ్మేళనంలో పాల్గొన్నారు.

పత్రికలకు ప్రభుత్వ అడ్వర్‌టైజ్‌మెంట్స్

మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 6— వార్తా పత్రికలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ యిచ్చే అడ్వర్‌టైజ్‌మెంట్స్ కోటాలను సూచించడానికి స్పష్టమైన వ్యక్తులతో" కమిటీని ఏర్పాటు చేయాలని మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు నేటి సాయంత్రం యిక్కడ సూచించారు.

కీర్తిశేషులు భాషా సుబ్బారావు పేరుతో ఏర్పాటుచేసిన గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ, ప్రపంచంలోని యితర ప్రాంతాలలో మాదిరిగానే, అడ్వర్‌టైజ్‌మెంట్స్ ద్వారా ప్రత్యక్షంగాగాని లేక పరోక్షంగా గాని ప్రభుత్వం వార్తాపత్రికలను కంట్రోలు చేస్తుందని శ్రీ సుబ్బారావు తెలియజేశారు. అటువంటి సందర్భాలలో అడ్వర్‌టైజ్‌మెంట్స్ యిచ్చే విధివిధానాధికారం ప్రభుత్వానికి విడిచిపెట్టకూడదని, లేకపోయినట్టయితే అధికార దుర్వినియోగం జరగడానికి దారి తీస్తుందని ఆయన అన్నారు.

కేంద్రంలోను, ఆంధ్రప్రదేశ్‌లోను ప్రవేశపెట్టిన ప్రెస్ బిల్లులను ప్రస్తావించి, "ఆ బిల్లులు వార్తా పత్రికల మెడలకు ఉరి త్రాళ్ళు తగిలించడం మినహా మరేమీ కాదని" చెప్పారు.

వ్యాఖ్యానించడానికి, ప్రశాభిప్రాయాన్ని తీర్చి దిద్దడానికి పత్రికలకు స్వేచ్ఛ ఉండాలన్నారు.

శ్రీ భాషా సుబ్బారావు మేధా సంపత్తికి ఆయన ఘనాపాటులు అర్పించారు.

ప్రొఫెసర్ ఎం. వెంకట రంగయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ గోపాల్‌రావు ఎక్కోటే కూడా సమావేశంలో పాల్గొన్నారు.

గోష్ఠి కన్వీనరు శ్రీ వి. కాళిదాసు అంతకుముందు అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ భాషా లక్ష్యాలను ప్రచారం చేయడానికి త్వరలో ఇంగ్లీషు వార పత్రిక ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

న్యూఢిల్లీకి తిరిగి రాష్ట్రపతి రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 7— రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజులు వున్నతర్వాత నేటి ఉదయం తిరిగి ఇక్కడికి వచ్చారు

ఆయన హైదరాబాద్ నుంచి బయలుదేరి నప్పుడు బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయ్, మంత్రులు, ప్రభుత్వోద్యోగులు పుర ప్రముఖులు వీడ్కోలు చెప్పారు

మైసూరు ఆహార మంత్రి శ్రీ ఓతర్ జాను పెట్టి అక్టోబరు ఆరవ తేదీన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఓ పెక్కు ప్రాంతాలు తీవ్ర దుర్భిక్షానికి లోనైనప్పటికీ మొత్తం మీద ఆహార పరిస్థితిపై ఆందోళనకు ఎట్టి ఆధారాలులేవని పేర్కొన్నట్టు మంగళూరు వార్త.

గన్నవరం విమానాశ్రయం వద్ద రాష్ట్రపతితో పార్లమెంటు సభ్యులు శ్రీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్, శ్రీ మాగంటి అంకినీడు

"గాంధిజీ ఆశయాలను యువకులు అమలు పరచాలి"

భావన్నారాయణ శ్రేష్ఠి

చిత్రపటావిష్కరణ సమయంలో

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 6— గాంధిజీ ఆశయాలు మానవ కల్యాణానికి అతి ఉత్తమమైనవని, గాంధి మార్గమే శాశ్వతమైనదని, దానిని గుర్తించే యావత్ ప్రపంచంలోనూ గాంధిజీ శతజయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, నేటి కాంగ్రెస్ కార్యాలయంలో "దానశీల" శ్రీ కాకరపర్తి భావన్నారాయణ శ్రేష్ఠి ఛాయాచిత్రాన్ని ఆవిష్కరిస్తూ నేటి సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

భవన దాత చిత్రపటాన్ని 20 ఏళ్ల అనంతరం భవనంలో ఆవిష్కరించినా, గాంధి శతజయంతి ఉత్సవాలలో ఆ పటాన్ని నెలకొల్పడంలో ఒక ప్రత్యేకత కలదని అన్నారు. శ్రీ భావన్నారాయణ గొప్ప వ్యక్తి అని అనేక దానధర్మాలు చేస్తూ కళాశాలను నెలకొల్పి విద్యార్థులకు విద్యాదానం చేశారని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

గాంధి మహాత్ముడు భారతీయుల మనస్సును వికసింపచేశారని, మానవసేవే ఉత్తమమైనదని నిరూపించి ప్రపంచానికి బాటారని మానవుణ్ణి ఉన్నత భావాలతో పైకి తీసుకురావడానికి మహాత్ముడు ప్రయత్నించారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

నిర్మాణ కార్యక్రమాన్ని విద్యార్థులకు, యువకులకు అప్పగించాలని అన్నారు. వారు గ్రామ గ్రామాలకు జట్లుగా వెళ్ళి పారిశుద్ధ్యం, హరిజన సేవా కార్యక్రమాలను చేపట్టి గ్రామ పురోభివృద్ధికి పాటుపడాలనిఆయన అన్నారు.

ప్రతి జిల్లాలో కనీసం వంద గ్రామాలలోనైనా విద్యార్థులు పై కార్యక్రమాన్ని చేపట్టి గాంధి ఆశయాలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకట రత్నం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, శ్రీ భావన్నారాయణ ఈ పట్టణంలో విద్యాదానం చేశారని, త్వరలో ఒక మహిళా కళాశాల స్థాపనకు వాగ్దానం చేయనున్నారని తెలియచేశారు.

రాష్ట్ర పరిశ్రమశాఖ మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి ప్రసంగిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు నేడు వాస్తవంతో వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రచారంచేసి రాష్ట్రప్రభుత్వ నిర్వహణకు దోహదమివ్వాలని విజ్ఞప్తిచేశారు.

రాష్ట్ర ప్రభుత్వం శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన సుస్థిరత్వాన్ని పొందించి కేంద్ర ప్రభుత్వానికి సహాయ పడుతున్నదని అన్నారు.

తొలుత నేటి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు ముఖ్యమంత్రికి స్వాగతంచెప్పి, శ్రీ భావన్నారాయణశ్రేష్ఠి 20 ఏళ్ళ క్రితం కాంగ్రెసుకు భవన దానాన్ని చేసినందుకు ఆయన్ని ప్రశంసించారు.

శ్రీ కాకరపర్తి భావన్నారాయణశ్రేష్ఠి ముఖ్యమంత్రి, తదితర మంత్రులకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకానికి నూతన వస్త్రాలు బహూకరించి పుష్పమాలలు సమర్పించారు.

నర్మదా నది జలాల వివాదం

ట్రిబ్యునల్‌కు నివేదించాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి సూచన

అహమ్మదాబాద్, అక్టోబర్ 6— నర్మదా నదీ జలాల వివాదాన్ని సంప్రతింపులద్వారా పరిష్కరించడం సాధ్యపడకపోయిన పక్షంలో అట్టి వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నే డిక్కడ సూచించారు.

వివాదాలను అవరిష్కృతంగా వుండడం హానికరమని ఆయన హెచ్చరించారు.

స్వదేశీ భావంతో కృషి

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

విజయవాడలో కృష్ణా పుష్కరం ప్రదర్శనకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, అక్టోబర్ 6—

గాంధీజీ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్వదేశీ ఉద్యమాన్ని దేశంలో పునరుద్ధరించి స్వదేశీ భావాలను ప్రజలలో నెలకొల్పాలని నేటి సాయంత్రం కృష్ణా పుష్కరం పారిశ్రామిక, వ్యావసాయిక, సాంస్కృతిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవంచేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు.

నలభై సంవత్సరాల క్రితం దేశంలో స్వదేశీ ఉద్యమాన్ని కొనసాగించి, విదేశ వస్తు, వస్త్ర బహిష్కరణ ద్వారా లాంకాషైరు మిల్లులను మూయించడం జరిగినదని, అట్టి ఉద్యమాన్నే నేడు దేశంలో కొనసాగిస్తే విదేశ వస్తువులపై ఆధారపడ నక్కరలేదని తద్వారా దేశీయ వస్తువులను ప్రోత్సహించి, దేశ సంపదను పెంపొందించుకొని దేశం స్వయం సమృద్ధి గా రూపొంద వచ్చునని ఆయన తెలియచేశారు.

ఏ దేశమైనా ఇతర దేశాలపై ఆధారపడి వున్నంత కాలం సజీవంగా మన లేదని, దేశం స్వశక్తి మీద బ్రతికేందుకు ప్రయత్నించాలని ఆయన అన్నారు.

దేశం స్వయం సమృద్ధిని సాధించాలని లేకపోతే ఏ ఒక్కరూ బ్రతక లేరని అన్నారు. ఆ సమస్యను పరిష్కరించడానికి ఆలోచన, కార్యాచరణలలో నూతనంగా విప్లవం రావాలని ముఖ్యమంత్రి పెల్లడించారు.

దేశంలో, అందులో కృష్ణాజిల్లాలో సంపద అధికంగా వున్నదని అది సద్వినియోగ పడేటట్టు చూడాలని అన్నారు. సంపదను వెలికి తీయడానికి ప్రయత్నించాలని, అవసరంవస్తే వడ్డీ వ్యాపారాన్ని అరికట్టేందుకు ప్రయత్నించాలని ఆయన అభిప్రాయాన్ని పెల్లడించారు.

భాగ్యవంతులవద్ద వున్న ధనాన్ని సద్వినియోగం చేయాలని, సంపదను అభివృద్ధి చేయటకు కృషిచేయాలని, లేనిపక్షాన అది విధ్వంసయోగం కాగలదని ఆయన వివరించారు.

పంపులో అనాటి కాలాలు అనేక మార్పులు వస్తున్నాయని, దూరదృష్టితో నూతన కార్యక్రమాలను కొనసాగిస్తూ, ఉత్పత్తిని పెంపొందించుకొంటూ నీరి సంపదను అభివృద్ధిపరచుటకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆయన వివరించారు.

పారిశ్రామిక ప్రదర్శనలవల్ల దేశంలో ఉత్పత్తిఅయ్యే వస్తువులను చూడడానికి, నేర్చుకొనడానికి, వీలైతే ఆదరణలో పెట్టడానికి అవకాశం లభించగలదని, ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే వ్యవసాయంతోపాటు పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందాలని అన్నారు.

నవంబరు, డిసెంబరు నెలలలో రాష్ట్ర పరిశ్రమలశాఖ డైరెక్టరు కొన్ని జిల్లాలు పర్యటించి ఆయా ప్రాంతాలలో ఉత్పత్తి అయ్యే ఖనిజాల విషయంలో పరిశీలన చేసి, వాటిని వెలికితీసి, సద్వినియోగ పడేటట్టు చూడగలరని ఆ సందర్భంలో తాము కూడా ఆయా జిల్లాలు పర్యటించగలమని ముఖ్యమంత్రి పెల్లడించారు.

పరిశ్రమలశాఖ మంత్రి ప్రసంగం

సమావేశానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి వి. వి. గురుమూర్తి అధ్యక్షత వహిస్తూ, రాష్ట్రం వ్యావసాయికంగా అభివృద్ధిని సాధించి అగ్రస్థానం వహించినదని పారిశ్రామికంగా అదే అభివృద్ధిని సాధించి పురోగమించగడానికి ప్రయత్నించాలనివిజ్ఞప్తి చేశారు.

విజయవాడలో జవహర్ ఆటోనగరును స్థాపించుకొనడం జరిగినది చిన్న తరహా స్కూటర్ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ప్రయత్నించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనట్టు ఆయన పెల్లడించారు.

విజయవాడలో ట్రాక్టర్, మోటారు పార్టులు తయారుచేసే ఫ్యాక్టరీని స్థాపించటకు ప్రయత్నం చేయగలమని, అట్టి ఫ్యాక్టరీనినెలకొల్పితే రోడ్‌ట్రాన్స్‌పోర్టు సంస్థకు, ప్రైవేటు ట్రాన్సుపోర్టువారికి ఉపయుక్తంగా వుండగలదని మంత్రి తెలియ చేశారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం ప్రదర్శన ప్రాంగణంలో జాతీయ వస్త్రకావిష్కరణ జరిపిన అనంతరం ప్రసంగిస్తూ పారిశ్రామిక ప్రదర్శన వల్ల అనేక విధాలుగా లబ్ధి పొందవచ్చునని, ప్రతిఒక్కరూ ప్రదర్శనను తిలకించాలని విజ్ఞప్తిచేశారు.

తొలుత పారిశ్రామిక ప్రదర్శన అధిపతి శ్రీ కె. రాజగోపాల్‌ప్రసాద్ ముఖ్యఅతిథులకు స్వాగతంచెప్పి, సన్మానపత్రాలు సమర్పించారు.

సమావేశం అనంతరం నృత్యప్రదర్శన జరిగినది.

పంజాబ్ అప్రోప్రియేషన్ చట్టంపై సుప్రీంకోర్టు తీర్పు

పరిశీలనకై కమిటీ ఏర్పాటుకు శాసనసభాధ్యక్షుల సభ తీర్మానం

త్రివేంద్రం, అక్టోబరు 6—

పంజాబ్ అప్రోప్రియేషన్ చట్టంపై శాసన సభలకు, శాసన సభాధ్యక్షులకు సంబంధించినంతవరకు, సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పువలన ఏర్పడిన పరిస్థితిని పరిశీలించడానికి కమిటీని ఏర్పాటు చేసే అధికారాన్ని లోకసభ స్పీకరుకు యివ్వడానికి రెండు రోజులపాటు జరిగిన శాసన సభల అధ్యక్షుల సమావేశం నే డిక్కడ నిర్ణయించింది.

సుప్రీం కోర్టు తీర్పువలన ఏర్పడిన పరిస్థితిపై సమావేశంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్టు ఆ సమావేశ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

కమిటీ తన నివేదికను 1969 సంవత్సరంలో గోవాలో జరగబోయే సమావేశానికి సమర్పించాలి.

సమావేశానంతరం శ్రీ సంజీవరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఏర్పాటు చేయబోయే ఆ కమిటీ, ఆ సమస్యను గురించి పూర్తిగా పరిశీలిస్తుందని తెలియజేశారు.

పంజాబ్ స్పీకర్ శ్రీ కోర్‌మాన్ తన వర్గాన్ని సమర్థించుకున్నారా? అని అడిగిన ప్రశ్నకు, పంజాబ్‌లో ఆ సమయంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితి చాలాగందరగోళంగా ఉండడం మూలంగా, అతని పరిస్థితి క్లిష్టంగా తయారైనదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. అటువంటి పరిస్థితులలో వ్యవహరించడానికి తగిన మార్గదర్శక సూత్రాలను తయారు చేయాలని శ్రీమాన్ కోరినట్టు కూడా లోకసభ స్పీకర్ చెప్పారు.

పత్రికా విలేకరులకు తెలియజేస్తూ, శాసన సభలు అని విధానం గురించి, సత్యాల ప్రవర్తనా విధానం గురించి లోకసభ స్పెకరు ఏర్పాటు చేసిన సమానా విధానాలను కూడా ఏర్పరచబోయే కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు.

పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి ప్రసంగిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు నేడు వాస్తవంతో వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రచారంచేసి రాష్ట్రప్రభుత్వ నిర్వహణకు దోహదమివ్వాలని విజ్ఞప్తిచేశారు.

రాష్ట్ర ప్రభుత్వం శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన సుస్థిరత్వాన్ని పొందించి కేంద్ర ప్రభుత్వానికి సహాయ పడుతున్నదని అన్నారు.

తొలుత నేటి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు ముఖ్యమంత్రికి స్వాగతంచెప్పి, శ్రీ భావన్నారాయణశ్రేష్ఠి 20 ఏళ్ళ క్రితం కాంగ్రెసుకు భవన దానాన్ని చేసినందుకు ఆయన్ని ప్రశంసించారు.

శ్రీ కాకరపర్తి భావన్నారాయణశ్రేష్ఠి ముఖ్యమంత్రి, తదితర మంత్రులకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకానికి నూతన వస్త్రాలు బహూకరించి పుష్పమాలలు సమర్పించారు.

కాశ్మీర్‌లో ప్రమాద పరిస్థితి

పాకిస్తాన్‌దే బాధ్యత అని సమితిలో భారత ప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 6— కాశ్మీర్‌లోని ప్రజలను పాకిస్తాన్ రెచ్చగొడుతున్నదని, తద్వారా అక్కడ ప్రమాదకరమైన పరిస్థితిని సృష్టించుతున్నదని సమితి సర్వ సభ్య సమావేశంలో భారత దేశం తెలియజేసింది.

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ బి. ఆర్. భగత్ సమితి సమావేశంలో ప్రసంగిస్తూ, "ప్రమాదకర పరిస్థితినిగనుక సృష్టిస్తే అందుకు పూర్తిబాధ్యత పాకిస్తాన్ వహించవలసి ఉంటుందని పాకిస్తాన్ విదేశాంగ మంత్రికి స్పష్టం చేయదలచుకున్నా"నని చెప్పారు.

అంతకు ముందు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి చేసిన ప్రసంగానికి సమాధానం చెబుతూ శ్రీ భగత్, "జమ్మూ-కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం. దానిపై మా సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించే ఏ వాదనను లేక కోర్కెను అంగీకరించడని స్పష్టం చేయదలచుకున్నాను" అని ఆయనే అన్నారు.

కాశ్మీర్ మంత్రివర్గంలో మార్పులు

త్వరలో సంభవమట

జమ్మూ, అక్టోబరు 6— కాశ్మీర్ మంత్రి వర్గాన్ని వచ్చే 28 వ తేదీన జరిగే శాసన సభ సమావేశానికి ముందుగా పునర్వ్యవస్థీకరించ వచ్చునని తెలుస్తున్నది.

1964లో శ్రీ పాదిక్ ఏర్పాటుచేసిన మంత్రివర్గం వలె మంత్రివర్గాన్ని చిన్నదిగా ఏర్పాటు చేయవచ్చునని తెలుస్తున్నది.

ఉప మంత్రి పదవులను, పార్లమెంటరీ కార్యదర్శుల పదవులను ముఖ్యమంత్రి రద్దు చేయాలనే ప్రతిపాదనను మంత్రివర్గం పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇరాక్ ప్రభుత్వం తిరుగుబాటు

సైనికాధికారుల విఫలయత్నం

బీరూట్, అక్టోబర్ 6— ఇరాక్ బాత్‌పార్టు ప్రభుత్వంపై జరిగిన సైనిక తిరుగుబాటు విఫలమయినట్టు ఇక్కడకు అందిన సమాచారం ద్వారా తెలియ వచ్చింది.

లోగడ ఎదురీచ్యుతమయినరాజవంశానికి విధేయుడైన రిటైర్డ్ జనరల్ అబ్దుల్‌హదీ రవి నాయకత్వాన ఈ తిరుగుబాటును కడచిన నెల 28 వ తేదీన జరపాలని కుట్ర జరిగినట్టు తెలుస్తున్నది రవి, ఇతర అధికారులను అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది.

బెంగాల్‌లో 310 మంది మృతి

వరదల మూలంగా డార్జిలింగ్ జిల్లాలో

డార్జిలింగ్, అక్టోబర్ 6— గత వారంగు రోజులుగా కురిసిన భారీవర్షాల మూలంగా, డార్జిలింగ్ తదితరజిల్లాలలో కొండచరియలు విరిగిపడడం మూలంగా, ఇళ్ళుకూలిపోవడం మూలంగా చనిపోయిన వారి సంఖ్య 310 కి పెరిగినట్టు ఇక్కడి జిల్లా కేంద్రకార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

వారిలో 187 మంది డార్జిలింగ్ సాదర్, కుర్సియాంగ్ సబ్‌డివిజన్‌లోను, 108 మంది కాలిపాంగ్‌లోను, నలుగురు సిలిగురి సబ్‌డివిజన్‌లోను చనిపోయారు.

తియస్తా, కొత్తగా నిర్మించిన బాలసన్ వంతెన కొట్టుకుపోవడం వలన, నది తట్టల ప్రక్కన ఉన్న సుమారు వాలుగు వందల కుటుంబాల స్థితి తెలియరాలేదని అధికార వర్గాలు తెలియజేశారు.

"వాస్తవ స్వరాజ్యం"కై పార్టీరహిత ప్రభుత్వం

సర్వోదయ నాయకులు ఆచార్య వినోబా భావే సూచన

గయ, అక్టోబరు 6—

"వాస్తవ స్వరాజ్యం" స్థాపించడానికి దేశంలో పార్టీరహిత ప్రభుత్వం ఏర్పడాలని సర్వోదయ నాయకులు ఆచార్య వినోబా భావే నిన్న చెప్పారు.

పార్టీ గుర్తు పీడీ ఉండకూడదని, తమ ప్రతినిధులను ఎన్నుకోవడంలో ప్రజలకు స్వేచ్ఛ యివ్వాలనికూడా ఆయన చెప్పారు.

బుద్ధ గయలో బీహార్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ భావే పైవిషయం చెప్పారు.

ప్రస్తుత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మెజారిటీ ప్రజలు బాలా మైనారిటీ వారిచే పరిపాలింప బడుతున్నారని, ఇది బాలా అన్యాయమని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పద్ధతి పూర్తిగా విఫలమైనదని 21 సంవత్సరాల స్వాతంత్ర్యం రుజువు చేసిందని, పూర్తిగా వ్యవసాయ దేశమైనటువంటి భారతదేశం, ఆహారం కొరకు యితరులపై ఆధారపడడం విచిత్రమైన విషయమన్నారు.

ప్రభుత్వం ప్రజలందిగా ఉండాలని, ప్రతి గ్రామాన్ని "సర్వోదయ రిపబ్లిక్"గా తయారు చేయడానికి అభివృద్ధి పథకాన్నీ గ్రామాలలో దూరాందించాలని శ్రీ భావే చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడ వాస్తవ స్వరాజ్యం ప్రజలకు చాలా దూరంగా ఉందన్నారు.

అరవై సంవత్సరాల వయస్సు వచ్చిన తరువాత రాజకీయవేత్త ఎవరూ ఎన్నిక ద్వారా వచ్చే పదవులను స్వీకరించ కూడదన్న తన సూచనను ఆయన పునరుద్ఘాటించారు. హైకోర్టు న్యాయమూర్తులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పటికీ అరవై సంవత్సరాల తరువాత ఏవిధంగా ఉద్యోగ విరమణ చేస్తున్నారో, రాజకీయవేత్తలు కూడా అరవై సంవత్సరాలకు రిటైరు కావాలన్నారు.

రాజకీయ నాయకుడు తనకు వీలైనంత వరకు పదవిని అంటిపెట్టుకొని ఉండడంలో న్యాయం లేదన్నారు. ఈ విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలు తమ విజ్ఞప్తి పరిధిలో స్పష్టంగా పేర్కొనాలని చెప్పారు.

పెద్ద ఎత్తున "గ్రాండ్" చేయాలని, "రామరాజ్యం" స్థాపనకు యిది మొదటి మెట్టని ఆయన అన్నారు.

సమావేశంలో పాల్గొన్నవారిలో బీహార్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎ పి. శర్మ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కృష్ణవల్లభనారాయణ సింహాలు ఉన్నారు.

వెనుకబడిన జాతుల ఇబ్బందులు

గుంటూరు సభలో

మంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 6— ప్రభుత్వం నియమించిన వెనుకబడిన జాతుల కమిషన్‌తో సహకరించి, ఇబ్బందులను తొలగించుకొనడానికి కృషి చేయవలసిందిగా రాష్ట్ర సమాచారశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేడిక్కడ వెనుకబడిన తరగతుల ప్రతినిధులకు సూచించారు.

వెనుకబడిన తరగతుల వారి సంఖ్య హెచ్చుగా వున్నప్పటికి వారి బలం తక్కువ అని, కార్యకర్తలలో చైతన్యాన్ని, సంఘటిత శక్తిని క్రోడీకరించి వెనుకబడిన తరగతులవి విస్పృహను తొలగించాలని మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం వున్న సమితుల సంఖ్యను, తాలూకాల సంఖ్యను దాదాపు సమాన ప్రాతిపదికకు తీసుకు వచ్చే ప్రతిపాదనను ప్రభుత్వం సహకరిస్తున్నదని దాని ఫలితంగా తాలూకాల సంఖ్య పెరగవచ్చునని, తాలూకా ప్రాంతాలలో వెనుకబడిన తరగతుల కాంగ్రెసును ఏర్పాటుచేయాలని మంత్రి సూచించారు. ఆ విధంగా భావి తరాలవారికైనా ఇబ్బందులు లేకుండా చేయాలని మంత్రి అన్నారు.

గుంటూరుజిల్లా వెనుకబడిన జాతుల మహాసభ సందర్భంలో నేటి సాయంత్రం శ్రీ అడివి హనుమంతరావు అధ్యక్షతన ప్రతినిధుల సమావేశం జరిగింది.

ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు శ్రీ తదలవాడిబుబ్బారావు స్వాగతంచెప్పారు.

గుంటూరుజిల్లా వెనుకబడిన జాతుల కాంగ్రెసును రాష్ట్రసంస్థకు అనుబంధంగా ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

కమిషన్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు. శాసన మండలికి గవర్నర్ నామినేట్ చేసిన సభ్యులలో వెనుకబడిన తరగతుల ప్రతినిధికి కూడా అవకాశం యివ్వాలని, శాసన సభలో నీళ్ల సంఖ్యను పెంచాలని, అన్ని అకాడమీలలో ప్రాతినిధ్యంఇవ్వాలని, హాస్టల్స్‌సంఖ్య పెంచాలని స్వర్ణకారుల ఋణాలను రద్దు చేయాలనికోరుతూతీర్మానాలుఆమోదించారు

శ్రీయుతులు ఏ. వెంకటేశ్వరరావు, పేమవరపు వెంకటేశ్వరరావు, శ్రీకంఠం, కె. వీరాచారి ప్రభృతులు ప్రసంగించారు.

దక్షిణాదిలో పార్లమెంట్ సమావేశం

లోకసభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి సమర్థన

త్రివేంద్రం, అక్టోబరు 6— భారత సమైక్యత ప్రయోజనం దృష్ట్యా దక్షిణాదిలో పార్లమెంటు సమావేశం జరపడం మంచిదని లోకసభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి నే డిక్కడ చెప్పారు.

అదనపు వ్యయం అయినప్పటికీ దక్షిణాదిలో పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లయితే, దేశం మొత్తానికి అది ఉపయోగ పడుతుందన్నారు దేశం సమైక్యంగా లేకపోతే సర్వనాశనమని చెప్పారు.

త్రివేంద్రం మేయర్ సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానం చెబుతూ, శ్రీ సంజీవరెడ్డి పై విషయం చెప్పారు. అంతిమనిర్ణయం చేయవలసింది కేంద్ర ప్రభుత్వమని, ఈ విషయంలో తాను చేయగలిగింది చాలా తక్కువని ఆయనఅన్నారు.

మేయర్ శ్రీ జి. కుట్టప్పన్ తనస్వాగత పత్రంలో, పార్లమెంటు సమావేశం త్రివేంద్రంలో జరపాలన్న ప్రతిపాదనను సానుభూతితో పరిశీలించాలని శ్రీ సంజీవరెడ్డిని కోరారు.

పార్టీ రహిత ప్రభుత్వం ఏర్పాటు

స్వతంత్ర పార్టీ మహాసభ తీర్మానం

స్వతంత్రనగర్, అక్టోబరు 6— దేశంలోని పార్టీలతో నిమిత్తం లేకుండా మేధావులతో కూడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని స్వతంత్రపార్టీ అయిదవ మహాసభ నేడు వి

మూడు నెలలలో పలువురు మిజో విద్రోహుల వధ: పెక్కు మంది లొంగుబాటు

షిల్లాంగ్, అక్టోబరు 7—

మిజో జిల్లాలో కడచిన మూడు నెలలలో భద్రతా దళాలతో సంఘర్షణలకు తలపడగా తొంభై మంది మిజో విద్రోహులు వధించబడినట్టు ఇక్కడకు అందిన విశ్వసనీయమైన సమాచారం వలన తెలుస్తున్నది.

ఈ మూడు నెలల వ్యవధిలోనే అవ పులలోని రహస్య స్థలాల నుంచి 88 మంది విద్రోహులను భద్రతాదళాలు పట్టుకున్నాయి.

లొంగిపోయిన విద్రోహుల సంఖ్య 750 కి పెరిగింది.

అంతర్రాష్ట్రీయ సరిహద్దు పొడవునా భద్రతా చర్యలను పటిష్ఠం చేసినందువలన పెక్కుమంది విద్రోహులు తూర్పు పాకిస్తాన్‌లో చిక్కుకొని పోయారని, వారందరు అయుధాలకు శిక్షణకు అక్కడకు పోయారని తెలుస్తున్నది.

తూర్పు పాకిస్తాన్‌లో చిక్కుకొని పోయిన విద్రోహుల మూరా ఒకటి కొద్ది రోజుల క్రితమే మిజో జిల్లా దక్షిణ అగ్రంలో కన్పించింది. జిల్లాలోకి చొరవడ లేక ఈ విద్రోహులు బర్మా సరిహద్దుగుండా మణిపూర్ వైపుకు దక్షిణ దిశగా వెళ్ళారని తెలుస్తున్నది.

ఈ మూరా మణిపూర్ సబ్ డివిజన్ భురాదంద్‌పూర్ చేరిందని భావించబడు తున్నది.

ఆ సబ్-డివిజన్‌కు చేరిన అనంతరం తిరిగి మిజో జిల్లాలోకి చొరబడడానికి ఎట్టి ప్రయత్నం జరుగలేదు

పెద్దపెట్టున ఈ విద్రోహులు వశం కావడంతో మారుమూల ప్రాంతాలలోని ప్రజల నైతిక స్థాయి పెరిగింది. ప్రజలు విద్రోహులకు సహాయం చేయడానికి విరాకరిస్తున్నారు.

తిండికి, ఇంటికి విద్రోహులు చిన్న చిన్న గుంపులుగా ఆ మారుమూల ప్రాంతాలలో తిరుగాడుతున్నారని, తమ మురాలలోకి కొత్తగా చేర్చుకొనడానికి చేస్తున్న ప్రయత్నాలు చెదరిపోయాయని తెలుస్తున్నది.

లాల్ డెంగావంటి ఈ విద్రోహుల అగ్రనాయకులు మినహా మిగిలిన వారందరు భద్రతా దళాలకు చిక్కడమో లేక సంఘర్షణలలో వధించబడడమో జరిగింది.

బ్యూనోస్ ఎయిర్స్‌లో ప్రధాని ఇందిరా గాంధికి ఎల్‌సాల్వెడార్ యూనివర్శిటీవారు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు

కేరళలో రాష్ట్రపతి పాలనకు సిఫారసు వార్త

నిరాధారమైనదని గవర్నర్ ఖండన

తిరువనంతపురం అక్టోబరు 7— కేరళలో రాష్ట్రపతి పాలనకు గవర్నర్ సిఫారసు చేశారని, "దేశాభిమాని" పత్రికలో వచ్చిన వార్త నిరాధారమైనదని కేరళ గవర్నర్ శ్రీ బి. విశ్వనాథన్ ఖండించారు.

రాజభవన్ నుంచి చేసిన ఒక ప్రకటనలో పత్రికలో వచ్చిన వార్త నిరాధారమైనదని స్పష్టంచేశారు.

రాష్ట్రంలో కేంద్ర రిజర్వు పోలీసులను నియమించాలని గవర్నర్ సిఫారసు చేసినట్టు వచ్చిన వార్త కూడా నిజం కాదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

తిరువేంద్రంలో కేంద్ర ఉద్యోగులకు నోటీసులు

ఎకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో

తిరువేంద్రం, అక్టోబర్ 7 — ఎకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో పని చేస్తున్న 329 మంది తాత్కాలిక ఉద్యోగులకు, తాత్కాలిక ఉద్యోగుల నిబంధనల క్రింద ఒక నెల "రెట్రెంచ్‌మెంట్" నోటీసులు యిచ్చారు.

కేంద్ర సూదనల మేరకు ఈ చర్య తీసుకున్నట్టు తెలుస్తున్నది.

ఈ కార్యాలయంలో మొత్తం 1500 మంది ఉద్యోగులున్నారు.

సెప్టెంబర్ 19 వతేదీ సమ్మె అనంతరం 44మంది శాశ్వత ఉద్యోగులపై కూడా చర్య తీసుకున్నారు. ఇందులో 22 మందికి సెప్టెంబర్ 23వతేదీన ఏడుగురికి అక్టోబర్ మూడవ తేదీన సస్పెన్షన్ ఉత్తరువులిచ్చారు.

శ్రీ కృష్ణమూర్తిరావు మృతికి నిజలింగప్ప సంతాపం

బెంగుళూరు, అక్టోబరు 7— లోకసభ మాజీ డిప్యూటీ స్పీకరు శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తి రావు మరణం తనకు వ్యక్తిగతంగా లోటు అని కాంగ్రెసు అధ్యక్షులు అన్నారు.

మైసూర్‌లోని దుర్భిక్ష పీడిత ప్రాంతాలలోని కొన్ని జిల్లాలు పర్యటించిన అనంతరం మొన్న రాత్రి బెంగుళూరు తిరిగి వచ్చారు.

"స్వాతంత్ర్య పోరాట కాలంలోను, న్యాయశాస్త్రాభ్యాసం చేసే రోజులలోను ఆయనతో నాకు పరిచయం వున్నది ఆయన నా సహపాఠి. ఆయన మరణం "నా సహోదరుని మరణం వంటిది" అని అన్నారు.

రూ. 10 లకే రేడియో

బేటరీ పెట్టెలో పని చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో. అన్ని భాషలకూ గ్యారంటీ



గంటల పాటు తయారీ ప్రమాణంలో స్థానికంగా అన్ని ప్రదేశాలనుంచి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పాకింగ్, పోస్టేజి రూ. 2 C0 అవుతుంది. తొలి కేసు ఉచితం. వి. పి. పి. కి రాయండి. వచ్చిన వెంటనే సొమ్ము వాపసు చేయబడును.

American Trading Agency
Durgiana (R-3) Amritsar

వర్గీకృత ప్రకటన

తప్పిపోయినది

కుక్కపిల్ల తప్పిపోయినది

పొట్టి కుక్క. తెల్లగా వుండును. చెవి పైన, వీపుమీద గోధుమ రంగు మచ్చలుండును. తప్పిపోయినప్పుడు మెడకు బెల్టు వున్నది. ఆచూకీ తెలిసి ఈ క్రింది అడ్రెసుపై వప్పగించినవారికి తగిన బహుమానమీయబడును.

శ్రీ వెంకటేశ్వర టాకీస్, మంగళగిరి

కేంద్రంలో విస్తృత ప్రాతిపదికపై అన్ని ప్రజాస్వామ్య పక్షాల ప్రభుత్వం

దేశ సమస్యల పరిష్కారానికి అవసరమని స్వతంత్ర పార్టీ జాతీయ మహాసభ తీర్మానం

ఇండియా అణ్వాయుధాలను తయారుచేయాలన్న తీర్మానానికి శ్రీ రాజగోపాలాచారి తీవ్ర వ్యతిరేకత

స్వతంత్రనగర్ (భువనేశ్వర్), అక్టోబర్ 7—

కమ్యూనిస్టులు మినహా, అన్ని ప్రజాస్వామ్య పార్టీల సభ్యులతో కూడిన పటిష్టమైన విస్తృత ప్రాతిపదిక గల ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడాలని ప్రతిపాదిస్తూ ఒక తీర్మానాన్ని నిన్న స్వతంత్ర పార్టీ అయిదవ జాతీయ మహాసభ ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని స్వతంత్ర పార్టీ సంస్థాపక నాయకులు శ్రీ సి. రాజగోపాలాచారి రూపొందించారు.

పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎన్. జి. రంగా తీర్మానాన్ని ప్రతిపాదించారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వంలో నాయకత్వానికి అవసరమైన లక్షణాలు కొరవడినాయని, ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడానికి పోతున్నదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. కేంద్రంలో ప్రయోజనాత్మకమైన ప్రభుత్వం లేనందువల్ల, జాతి నిస్సహాయంగా వున్నదని, ఎటూ దిక్కులేదని అయోమయ పరిస్థితిలో ప్రస్తుతం దేశం వున్నదని ఆ తీర్మానంలో వివరించారు.

అందువల ఇటి పరిస్థితులలో జాతీయ భావం కలిగిన విస్తృత ప్రాతిపదికగల పటిష్టమైన ప్రభుత్వం దేశానికి ఎంతో అవసరమని ఆ తీర్మానంలో ఉద్ఘాటించారు. అన్ని ప్రజాస్వామ్య పార్టీల ప్రతినిధులతో ప్రభుత్వం ఏర్పడితే, అది అధిక శక్తివంతంగా వుండగలదని, దేశ సమస్యలను సులభంగా పరిష్కరించగలదని తీర్మానంలో వివరించారు.

నిన్న సాయంకాల సమావేశానికి శ్రీ రాజగోపాలాచారి కొద్దిసేపు మాత్రమే హాజరయ్యారు.

"ఇండియా అణ్వాయుధాలను తయారు చేయాలి" అన్న తీర్మానాన్ని తీవ్రంగా శ్రీ రాజగోపాలాచారి వ్యతిరేకించారు. ఈ తీర్మానాన్ని జాతీయ కార్యవర్గం సిఫారసు చేసింది. ఈ తీర్మానాన్ని ఉపసంహరించాలని ఆయన సూచించగా, తరువాత ఉపసంహరించుకొనడం జరిగింది.

అణ్వస్త్ర సంపన్న రాజ్యాలగు అమెరికా, రష్యాలు అణ్వస్త్రవ్యాప్తి నిరోధానికి ప్రస్తుతం ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో, అట్టి తీర్మానాన్ని ప్రతిపాదించడం చాలా ఆశ్చర్యకరంగా వున్నదని రాజాజీ పేర్కొన్నారు. అణ్వస్త్రాలవల్ల వినాశం కలుగుతుందే తప్ప, అట్టి మేలు చేకూరదని, అట్టి అయుధాల తయారీని కోరడం కంటే, వున్న అయుధాల తగ్గింపుకోసం సభ్యులు ప్రయత్నించాలని హితవు చెప్పారు.

ఈ తీర్మానాన్ని బీహార్‌కు చెందిన డాక్టర్ ఎస్. పి. సింగ్ ప్రతిపాదించగా, శ్రీ ఎం. ఆర్. మసానీ అందుకు వ్యతిరేకతను తెలిపారు. కాని గుజరాత్‌కు చెందిన శ్రీ హెచ్. ఎం. ఎబేల్‌తోసహా అరడజను మంది ప్రతినిధుల సమర్థన ఆ తీర్మానానికి లభించింది.

మొత్తం పది తీర్మానాలను మహాసభ ఆమోదించింది. వీటిలో ప్రీవీపర్సులు, విదేశాంగ విధానం, చెకోస్లొవాకియాకు సంబంధించిన తీర్మానాలు కూడా వున్నవి.

"పార్టీ విచ్ఛిన్నం కాబోదు"

రాజాజీ ఉద్ఘాటన

పార్టీ సంస్థాపక నాయకులు శ్రీ సి. రాజగోపాలాచారి ప్రసంగిస్తూ, మన నాయకులు ఏమి జరిగినప్పటికీ పార్టీ విచ్ఛిన్నం కాబోదు" అని స్పష్టం చేశారు.

స్వతంత్రపార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు జాతికి అవసరమైనవని రాజాజీ ఉద్ఘాటించారు.

ఓడ్పులో వ్యవహరించాలని, అధికారం కొసం ప్రాకులాడవలదని రాజాజీ హితవు చెప్పారు. అధికారం "గుర్రం" వంటిదని అయన ఉదహరించారు.

'నీకు గుర్రం దొరికితే ఎక్కి స్వారీ చేయి. అంతేకాని గుర్రం కోసం నీవు పడుగెత్తవద్దు" అని రాజాజీ హితవు చెప్పారు.

ఈసమావేశానికి హాజరైన ప్రముఖులలో డాక్టర్ హెచ్. జె. మెహతాబ్ శ్రీ పద్మిత మోహన్ ప్రధాన్, ఇద్దరు జనకాంగ్రెసు నాయకులే) శ్రీ రాధానాథరావ్ (ఎం.ఎల్.సి.) ప్రభృతు లున్నారు.

రెండు రోజుల మహాసభ ముగిసినపిదప బహిరంగ సభలో ఆచార్య రంగా, మసానీ, రాజాజీ ప్రభృతులు ప్రసంగించారు.

ఆచార్యరంగా ప్రసంగిస్తూ, కేంద్రంలో కమ్యూనిస్టుల మినహా, తక్కువ ప్రజాస్వామ్య పక్షాలతో కూడిన ప్రభుత్వం ఏర్పాటుకు ఆందోళన చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ ఈ సభకు అధ్యక్షత వహించారు.

దేశంలో నర్సు వృత్తికి ప్రోత్సాహం

కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 7— ఎంతమందికి నర్సులకు శిక్షణఇవ్వడం సాధ్యమైతే అంతమందికి శిక్షణ గరపేందుకు ప్రయత్నాలు గట్టిగా చేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా అన్నారు.

ప్రస్తుతం దేశంలో ప్రతి 11 వేల మందికి ఒక నర్సు వున్నదని. ప్రతి అయిదువేల మందికి ఒకరు వుండాలన్నది లక్ష్యమని అయన పేర్కొన్నారు.

స్థానిక ఆస్పత్రిలో శిక్షణ పూర్తి చేసుకొన్న నర్సుల, కాపింగ్ ఉత్సవంలో మాట్లాడుతూ ఆయన అలా అన్నారు.

అర్హులైన నర్సుల సంఖ్యను పెంచడంతోపాటు మనుష్య శక్తి వృధా కాకుండా చర్యలు తీసుకొనాలని ఆయన సూచించారు.

సమర్థులైన నర్సులు విదేశాలకు పోవడంపై మంత్రి ఆందోళనను వ్యక్తపరచారు.

వర్తమాన దేశమైన ఇండియాలో వ్యక్తిగత లాభాలను త్యజించడం అవసరమని మంత్రి శ్రీ సిన్హా అన్నారు.

దేశంలో ఆహార పరిస్థితి

ఇటీవలి వర్షాల వల్ల మెరుగుపడినట్టు శ్రీ షిండే ప్రకటన

చండీఘర్, అక్టోబరు 7— కొన్ని వర్షాలు పేర్కొన్నట్టు దేశంలో ఆహార పరిస్థితి అంత అసంతృప్తికరంగా లేదని కేంద్ర ఆహార శాఖ స్టేట్ మంత్రి శ్రీ అన్నా సాహెబ్ షిండే మొన్న ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

రాజస్థాన్‌లో దుర్భిక్షం కారణంగా అక్కడ ఆహార పరిస్థితి క్లిష్టంగా వున్నదని అయన చెప్పారు.

విస్తృతంగా వర్షాలు పడుతున్నందువల్ల గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మైసూర్‌లలో పరిస్థితి మెరుగుపడవచ్చునని అయన అన్నారు.

తూర్పు రాష్ట్రాలైన బెంగాల్, అస్సాం, బీహార్, ఉత్తర ప్రదేశ్‌లలో పరిస్థితి బాగానే వున్నదని అయన అన్నారు.

పంజాబ్, హరియానాలలో వర్షపాతం సహజమూలకంటె కూడా తక్కువగా వున్నప్పటికీ ఈ ఏడాది ఖరీఫ్ పంట గత సంవత్సరంకంటే ఎక్కువగా వుంటుందని శ్రీ షిండే అన్నారు.

"హనోయ్‌పై విమాన దాడులకు అమెరికా స్వస్తి చెప్పాలి"

ప్రధాని ఇందిరా గాంధి పునరుద్ఘాటన

కాంటియాగో, అక్టోబరు 7— వియత్నాం సమస్యను పరిష్కారం కనుగొనే నిమిత్తం ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులను వెంటనే నిలిపివేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మొన్న పునరుద్ఘాటించారు.

ఆమె ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, పారిస్‌లో హనోయ్, వాషింగ్టన్ ప్రతినిధుల మధ్య జరుగుతున్న శాంతి చర్చలలో ఒక పరిష్కారం కుదరగలదని తాను ఆశిస్తున్నట్టు తెలియజేశారు.

అలీన రాజ్యాల శిఖరాగ్ర సభ ఏర్పాటు విషయమై వివిధ ప్రభుత్వాలకు ప్రెసిడెంట్ టిటో వ్రాసిన లేఖను గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, అట్టి మహాసభ జరగాలో అవసరంలేదో నిర్ణయించడానికి సన్నాహక సంఘం అదిస్ అబాబాలో జరపాలని అందరూ అంగీకరించినట్టు శ్రీమతి ఇందిరా గాంధి తెలియజేశారు.

ప్రపంచంలో కొన్ని ప్రాంతాలలో అణ్వస్త్రరహిత మండలాలను ఏర్పాటు చేసే సమస్యను గురించి తాను చిలీ ప్రెసిడెంట్ ఫ్రీతో చర్చించలేదని ఆమె చెప్పారు.

దక్షిణ రొడీషియాపై ఆంక్షలకు కమిటీ

అధ్యక్షపదవికి ఇండియాఎన్నిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 7— దక్షిణ రొడీషియాపై ఆంక్షలు తీసుకోవడానికి ఉద్దేశించిన భద్రతాసంఘం కమిటీ అధ్యక్షురాలుగా ఇండియా ఎన్నికైనట్టు విదేశాంగ శాఖచే మొన్న వర్తమానం చేరింది.

ఈ కమిటీ మూడు మాసాలపాటు అధికారంలో వుంటుంది.

ఈ కమిటీలో ఆల్జీరియా, ఫ్రాన్సు, ఘానా, యుగోస్లావియా, సోవియెట్ యూనియన్, అమెరికాలకు సభ్యత్వం వున్నది.

పాశ్చాత్య దేశాలలో భారతీయ ఫాషన్లపై అభిరుచి

పాశ్చాత్య నిపుణుల వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 7— భవిష్యత్తులో రానున్న ఫాషన్లు, వాటి స్వరూపాలు లండన్‌కు చెందిన ఫాషన్ నిపుణులు ప్రదర్శిస్తారు. వారు కాశ్మీర్ గోవాల ప్రజలు ధరించే దుస్తుల తీరుతెన్నులను ఆధారంచేసుకొని అధునాతన వస్త్రధారణపై ఛాయా చిత్రాలను సేకరిస్తున్నారు.

ఈ బృందం ప్రస్తుతం ఇండియాలో వున్నది. భారత ప్రభుత్వం యాత్రల శాఖ ఆహ్వానాన్ని పురస్కరించుకొని అబ్బందం వచ్చింది.

ఈ ఫొటోలను ఆ బృందం త్వరలో ఒక అమెరికన్ పత్రికలో ప్రచురిస్తుంది.

లండన్‌లో ఫాషన్ మోడల్‌గా వుంటున్న కుమారి వెనెలోప్ ట్రీ విలేకరులతో మాట్లాడుతూ, నూలు ప్రింటు చీరలు, నిట్కా చీరలు "అద్భుతమైనవి" అని పేర్కొన్నారు.

పశ్చిమ దేశాలలో భారతీయ వస్త్రాలకు ఎటువంటి భవిష్యత్తు వుంటుందని ఒక విలేకరి ప్రశ్నించగా, "బరోపా దేశాలలోను, అమెరికాలోను వాటి ఎట్ల ఆకర్షణ కలకాలం వుంటుందని. అది అద్భుతమైనదని శ్రీమతి మిలియన్ ముల్లర్ అన్నారు.

శ్రీమతి ముల్లర్ అమెరికాలోని ఒక పత్రికకు "ఫాషన్లు"పై సంపాదకురాలు.

భారత నౌకాదళం విన్యాసాలు

కొచ్చిన్ నుంచి నౌకల పయనం

కొచ్చిన్, అక్టోబర్ 7—అరేబియా సముద్రంలో జరగనున్న నౌకా విన్యాసాలలో పాల్గొనడానికి నేటి ఉదయం ఇక్కడి నుంచి 21భారతనౌకలు బయలుదేరివెళ్ళాయి

రెండు క్రూయిజర్లు, నాలు ఫ్రిగేట్ స్కాడ్రన్‌లు, ఒక టేంకర్, ఒక ఫ్లీట్ టాంకర్, కొత్తగా సేకరించిన జలాంతర్గామి ఐ. ఎన్. ఎస్. "కలవరి" ఈ విన్యాసాలలో పాల్గొంటున్నాయి.

ఈ నౌకలు గోవా వద్ద కొంతికాలం పాటు వుంటాయి. అవి మూడు రోజుల పాటు విన్యాసాలలో పాల్గొన్న తర్వాత బొంబాయి చేరతాయి.

నౌకాదళం ప్రధానాధికారి అడ్మిరల్ ఎ. కె. చటర్జీ వతాక నౌక ఐ. ఎన్. ఎస్ "మైసూరు" నుంచి ఈ విన్యాసాలను తిలకిస్తారు.

సింకియాంగ్ గిల్గిత్ రోడ్డు

పాకిస్తాన్ వాదనకు ఇండియా తిరస్కృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 7—కొత్తగా నిర్మించిన సింకియాంగ్—గిల్గిత్‌రోడ్డు భారత భూభాగంలోనుంచి వెళ్ళదన్న పాకిస్తాన్ వాదనను ఇండియా త్రోసిపుచ్చింది.

రోడ్డునిర్మాణం విషయమై పాకిస్తాన్‌కు, చైనాకు అగస్టు రెండవ తేదీన ఇండియా నిరసన తెలపగా, అందుకు సమాధానంగా పాకిస్తాన్ పై విధంగా వాదించడం జరిగింది. పీకింగ్ ఇంతవరకు ఎట్టి సమాధానం ఇవ్వలేదు.

పాకిస్తాన్ అక్రమ ఆక్రమణలోవున్న జమ్మూ, కాశ్మీర్‌లోని భారత భూభాగం చైనా, పాకిస్తాన్‌లను వేరుచేస్తున్నదని. పాకిస్తాన్, చైనాలకు ఒకే సరిహద్దులేదని ఇటీవల పాకిస్తాన్‌కు ఎం పిన లేఖలో ఇండియా పునరుద్ఘాటించింది.

చైనా, పాకిస్తాన్‌ల మధ్య జరిగినట్టు చెప్పబడుతున్న సరిహద్దు ఒడంబడిక అక్రమమైనదని ఆ లేఖలో ఇండియా స్పష్టం చేసింది.

ఢిల్లీ ఆరోపణలకు ఆధారాలు లేవట

నాగవిద్రోహులకు తాము శిక్షణ గరపడం లేదని పాకిస్తాన్ బుకాయింపు

ఇస్లామాబాద్, అక్టోబర్ 7— నాగ, మిజో తిరుగుబాటుదార్లకు పాకిస్తాన్ శిక్షణ గరపుతున్నట్టు వచ్చిన వార్తలు పూర్తిగా "అబద్ధాలని, ఆధారరహితమైన"వని విదేశాంగ శాఖ ప్రతినిధి ఖండించారు.

ఇండియా సైనికంగా పెక్కు చర్యలు గైకొంటున్నప్పటికి అక్కడ శాంతిని నెలకొల్పలేక పోతున్నదని. అందువల్ల పాకిస్తాన్‌పై ఈ ఆరోపణలకు ఒడిగట్టినదని. వీటికి ఎట్టి ఆధారాలు లేవని అయన అన్నారు.

నాగ, మిజో విద్రోహులను పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్నట్టు ఢిల్లి మొన్న ఒక ప్రకటనలో పేర్కొన్నది.

మిజో, నాగ తిరుగుబాటుదార్లు పాకిస్తాన్ సైనికోద్యోగులకు, అయూబ్ ఖాన్‌కువ్రాసిన లేఖలో తమకు పెద్దఎత్తున పాకిస్తాన్ నుంచి అయుధాలు అందినట్టు భారత ప్రభుత్వ ప్రతినిధి మొన్న పేర్కొన్నారు.

పాకిస్తాన్‌తో చర్చలు

ఆపివేయాలని జనసంఘ్ నాయకులు బలరాజ్ మధోక్ సూచన

న్యూఢిల్లి, అక్టోబర్ 7— ఇండియా అంతరంగిక వ్యవహారాలలో పాకిస్తాన్ జోక్యం చేసుకొనడం మానేవరకు దానితో ఎట్టి రాజీపడ్డరులకు ఇండియా ప్రయత్నించరాదని జనసంఘ్ నాయకులు శ్రీ బలరాజ్ మధోక్ ప్రకటించారు.

నాగ, మిజో విద్రోహ దళాలకు పాకిస్తాన్ విదేశాంగశాఖ మద్దతు పున్నదన్న విషయం బయటపడడంలో పార్లమెంటు లోపల బయట ధైర్యత గల నాయకులు వెల్లడించిన భయాందోళనకు నిదర్శనం కనబడిందని శ్రీ మధోక్ ఒక ప్రకటన చేస్తూ చెప్పారు.

పాకిస్తాన్ విధానాలను, ఇండియాలో దాని జోక్యం గురించి బక్యరాజ్యసమితిలో బయటపెట్టాలని అయన సూచించారు.

వారణాసి వద్ద గంగానదిలో పడవ మునక

ఆరుగురి మరణం

వారణాసి, అక్టోబర్ 7— చంద్రగ్రహణ సందర్భంలో నిన్న సాయంత్రం ఇక్కడ గంగానదిలో అయిదుగురు శ్రీలు, ఒక శిశువు మునిగిపోయారు.

సుమారు 30 లేక 40 మంది ఒక్కసారే పడవలోకి ప్రవేశించడంతో యే సరికి ఈ ప్రమాదం హఠాత్తుగా జరిగింది. అయిదుగురు అక్కడికక్కడే మరణించారు. అనంతరం అస్పత్రిలో ఒక శ్రీ మరణించింది.

వీరందరు మధ్యప్రదేశ్‌లోని సత్నా నుంచి వచ్చారు.

రక్షక వర్గాలు సకాలంలో కలుగజేసుకున్నందు వలన పెద్ద ప్రమాదం తప్పిపోయింది. ఈ ప్రమాదం జరుగుతున్న సందర్భంలో జిల్లా మేజిస్ట్రేట్ ఇతర అధికారులతో కలసి ఒక లాంచీలో నదిలో పర్యవేక్షణా పర్యటన జరుపుతున్నారు

ప్రమాదం జరిగిన వెంటనే సహాయక వర్గాలు తీసుకొనబడినాయి. చాలామంది బ్రతికి బయటపడ్డారు.

బందిపోటు దొంగల అరెస్టు

గ్వాలియర్, అక్టోబర్ 7— ప్రఖ్యాత బందిపోటు మహాసింగ్ మురావారిని ఆయన పంపబడిన భవానీసింగ్, రాజేన్‌సింగ్ లను అగ్రా-బొంబాయి రోడ్డుమీద మొన్న అరెస్టు చేశారు.

శివపురి, గ్వాలియర్ జిల్లాలలో పెక్కు దోపిడి జరిగిన దోపిడీల సందర్భంగా వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణకు వయఃపరిమితి

ఒకటి రెండు రోజులలోనే తుదినిర్ణయం జరగగలదని మంత్రి నరసింహారావు హామీ

విజయవాడ, అక్టోబరు 7—

ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయఃపరిమితి విషయంలో ఒకటి రెండు రోజులలోనే తుది నిర్ణయం జరగగలదని నే డిక్కడ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శాసన మండలి సభ్యులు శ్రీ కొల్లూరి వెంకటేశ్వరరావుకు హామీ ఇచ్చారు.

తరచు ఉపాధ్యాయుల వయోపరిమితిని మార్పు చేయడంవల్ల ఉపాధ్యాయులు అనేక చిక్కులు ఎదుర్కొనవలసివస్తున్నదని. ఈ సంవత్సరంలో ఈ వయోపరిమితి విషయంలో మూడుసార్లు మార్పులు చేయడం జరిగిందని శ్రీ కోటేశ్వరరావు మంత్రికి విశదీకరించారు.

హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వని కారణంగా అటు పాఠశాలల పాలక వర్గాలు. ఇటు ఉపాధ్యాయులు సందిగ్ధావస్థలో వుండవలసి వస్తున్నదని, వెంటనే ఉపాధ్యాయుల వయోపరిమితిని శాశ్వరంగా నిర్ణయిస్తూ ఉత్తర్వు లివ్వవలసినవి అయిన అభ్యర్థించారు.

మంత్రిని ఇక్కడి ప్రభుత్వ అతిథి భవనంలో శ్రీ కోటేశ్వరరావు కలుసుకొని అలా విజ్ఞప్తి చేశారు.

వయోపరిమితికై తుది నిర్ణయం ఉత్తర్వులు చేసేముందు అనుభవం, పాండిత్యం గల ఉపాధ్యాయుల విషయాన్ని పృచ్ఛిస్తూ వుండకోగలమని కూడా శ్రీ పి. వి. నరసింహారావు హామీ ఇచ్చారు.

ప్రభుత్వంనుంచి నరయిన ఉత్తర్వులు లేవి కారణాన ముఖ్యంగా విజయవాడ మునిసిపాలిటీ కిందవున్న పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం జరగలేదని, పాఠశాలలను ప్రారంభించి నాలుగు నెలలు కావస్తున్నా ఇంకవరకుఉపాధ్యాయనియామకానికి సరయిన ఉత్తర్వు ఇవ్వకపోవడం సమంజసంగా లేదని, పాఠశాలలు పునః ప్రారంభించకముందే ఉపాధ్యాయుల నియామకానికి ఖచ్చితమైన ఉత్తర్వులను జారీ చేయడం అవసరమని శ్రీ కోటేశ్వరరావు మంత్రి దృష్టికి తీసుకొనివచ్చారు.

ఉపాధ్యాయుల నియామకం విషయంలో 1967 మే నెల ఒకటవ తేదీ తర్వాత మంజూరైన పోస్టులను కూడా భర్తీ చేసుకోవచ్చునని ఉత్తర్వు చేశామని, ఉపాధ్యాయులను నియమించడంలో ఇక ఎలాంటి జాప్యం వుండదని, అవసరమైన పోస్టు లన్నిటిలోను ఉపాధ్యాయులను నియమించుకోవచ్చునని, ఆ మేరకు మొన్ననే ఉత్తర్వులు చేశామని మంత్రి శ్రీ నరసింహారావు వెల్లడించారు.

హిందీ పండితుల పీరియడ్లను నిర్లక్ష్యం చేయడంలో చాలా అవందర్భాలు వున్నాయని, రెండవ పండితుని నియమించడానికి 38 పీరియడ్లు వుండవలసినే షరతును పెట్టడం వలన 35 పీరియడ్లువున్నా ఒకే పండితుని నియమించడం వలన పాఠశాలలో హిందీ బోధన సక్రమంగా సాగడం లేదని శాసనమండలి సభ్యుడు వివరించారు.

35 పీరియడ్లు ఒకే ఉపాధ్యాయుడు బోధించడం అసాధ్యమని, ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలించి తగిన ఉత్తర్వులను జారీచేయగలమని మంత్రి వాగ్దానం చేశారు.

వచ్చే సంవత్సరం తప్పనిసరిగా జూనియర్ కాలేజీలను ప్రారంభిస్తామని వాయిదావేసే ప్రశ్నే లేదని, పాఠ్యపుస్తకాలను తయారుచేసి తుదిమెరుగులను దిద్దుతున్నారని మంత్రి తెలియచేశారు.

పరిశ్రమల పెంపుదలకు ప్రోత్సాహక చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన

హైదరాబాద్, అక్టోబర్ 7— పారిశ్రామిక అభివృద్ధి పెంపుదలకు, పారిశ్రామిక వాటికలలో అద్దెలను తగ్గించడం, విద్యుచ్ఛక్తి సరఫరాలకు సహాయంచేయడం, అప్పులను వగైరాలు తగ్గించడంవంటి ప్రోత్సాహక చర్యలు గైకొనాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నది.

మోటారు స్పేర్ పార్టులు, కంపోనెంట్ లెదర్ షెల్లో కెమికల్ ఎలక్ట్రానిక్ పరిశ్రమల కోసం నాలుగు ప్రత్యేక పారిశ్రామిక వాటికలు నెలకొల్పాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

బొంబాయి రేడియో వ్యాపార ప్రసారాల వలన లాభం

అంచనాకన్న 5 లక్షలు ఎక్కువ రావచ్చునట

న్యూఢిల్లి, అక్టోబరు 7— బొంబాయి ప్రాంతంలో రేడియోల నుంచి వ్యాపార ప్రకటనల వలన రాబడి మొదట అనుకున్న దానికన్న అయిదు లక్షలు ఎక్కువ రావచ్చునని అంచనా వేయబడింది.

ఈ సంగతిని అలిండియా రేడియో డైరెక్టరు జనరల్ శ్రీ ఎ. కె. చందా నే డిక్కడ తెలియజేశారు.

బొంబాయిలో చేసిన ప్రయోగాలు అత్యద్భుత ఫలితాలు ఇచ్చాయని, త్వరలో కరీంనగర్ రేడియోస్టేషను నుంచి వ్యాపార ప్రకటనలు ప్రసారం చేశారు.

పశ్చిమ బెంగాల్ మధ్యంతరం ఎన్నికలు

ప్రంట్ అభ్యర్థుల చిట్ల 11వ తేదీన ప్రకటన

కలకత్తా, అక్టోబర్ 7— పశ్చిమ బెంగాల్‌లో జరగనున్న మధ్యంతరం ఎన్నికలకు యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థుల జాబితాను 11వ తేదీన ప్రకటించనున్నట్టు యూనిట్ కన్వీనర్ శ్రీ జ్యోతిబసు మొన్న పత్రికలవారితో చెప్పారు.

యునైటెడ్ ఫ్రంట్ కమిటీ నేడు రెండు గంటలపాటు సమావేశమైనది. ఈ కమిటీ ఎన్నికల ప్రచారాన్ని గురించి చర్చించింది. ఈ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ మరియు ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు హాజరైనారు.

మొత్తం 280 నియోజకవర్గాలలో 270 స్థానాలకు ఫ్రంట్ ఇప్పటికే అభ్యర్థులను నిర్ణయించింది మరి మూడు, నాలు నియోజకవర్గాలకు అభ్యర్థులను నిర్ణయించవలసి వున్నది.

నాగభూమిలో రెండవ సాధారణ ఎన్నికలు

గాంధీజీ మార్గాల అనుసరణకు దీక్ష

రాష్ట్రంలో వాడవాడలా బాపూజీ జయంతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, అక్టోబరు 7— బాపూజీ శత జయంత్యుత్సవం కార్యక్రమాన్ని ఇక్కడి గాంధీ విగ్రహం నుంచి నగర సంకీర్తనతో ప్రారంభించారు. బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి హారతి ఇచ్చారు.

బార్ రిక్రియేషన్ క్లబ్బులో మున్సిఫ్—మేజస్ట్రేటు శ్రీ మీర్జా గౌస్ బేగ్ అధ్యక్షతన శ్రీ వీరభద్రు పురమందిరంలో శ్రీ నున్న నారాయణరావు అధ్యక్షతన సభలు జరిగాయి. సర్వశ్రీ వాడ్రేవు సుబ్రహ్మణ్యం, మండెల విశ్వనాథం, కొమ్ముల సత్యనారాయణ పాలుపూడి ఈశ్వేశ్వరరావు, యర్రప్రగడ సత్యనారాయణమూర్తి ప్రభృతులు గాంధీజీ సిద్ధాంతాలను వివరించారు. శ్రీ పొన్నాడ హనుమంతరావు మండెల విశ్వనాథం. డాక్టరు ఊనకి రామారావు కృతజ్ఞతలను తెలియచేశారు.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం, అక్టోబరు 7— గాంధీ శత జయంతి సందర్భంగా తాడేపల్లిగూడెం పాతూరు హరిజనపేటలో గాంధీజీ చిత్రాన్ని ఊరేగించారు హరిజనపేట సభలో సర్వశ్రీ వ్రత్తి శేషయ్య, ఎసర కృష్ణమూర్తి, తాడేపల్లి వెంకన్న ఉపన్యసించారు.

కారా గ్రంథాలయంలో శ్రీ చింతలపాటి లచ్చిరాజు అధ్యక్షతన జరిగిన సభలో డాక్టరు తేలరి రాజేశ్వరరావు సర్వశ్రీ కోనా సూర్యనారాయణమూర్తి, జి. కె. సత్యం, వ్రత్తి శేషయ్య, శ్రీమతి దామోజిపువు లక్ష్మీనరసమ్మ ఉపన్యసించారు. శ్రీమతి వ్రత్తి మణెమ్మ బృందం "రామ్‌దున్", గాంధీజీ పాటలు పాడారు.

కృష్ణాజిల్లా ఎల్. ఎల్. ఎ. అధ్వర్యాన గాంధిజీ శతజయింత్యుత్సవం

బందరు, అక్టోబరు 7— కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ అధ్వర్యాన గాంధీజీ శత జయంత్యుత్సవం కార్యక్రమం మొన్న జరిగినది

శ్రీ వడ్డి రంగారావు జాతీయ పతాకను ఆవిష్కరించారు. గాంధీజీ జీవిత చిత్ర ప్రదర్శనకు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య ప్రారంభోత్సవం చేశారు. గాంధీ సాహిత్య ప్రదర్శనకు శాసనమండలి సభ్యులు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. ఫిల్మ్ ప్రొజెక్టరుకు అసిస్టెంట్ ఎల్బిక్ రిలేషన్స్ ఆఫీసరు శ్రీ వి. రామలింగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

సాయంత్రం జరిగిన సభకు శ్రీ కొడాలి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఎల్. ఎల్. ఎ చైర్మన్ శ్రీ కలపాల సూర్యప్రకాశరావు స్వాగతోపన్యాసం చేశారు.

ఏర్పాటేతగా, సాంఘిక సంస్కర్తగా గాంధిజీ జీవితాన్ని శ్రీ ఎ ఎస్. అవధాని వివరించారు గాంధిజీ తాత్విక దృష్టిని డాక్టరు కుప్పా వెంకట్రామశాస్త్రి వివరించారు.

కార్యదర్శి శ్రీ వేములపల్లి చంద్రశేఖరరావు వందన సమర్పణం చేశారు.

మరికొన్ని చోట్ల

కృష్ణాక్లబ్బులో శ్రీ తురగా వెంకటరావు అధ్యక్షతన గాంధీ జయంత్యుత్సవం జరిగినది

స్థానిక కాంగ్రెసు, యువజన, విద్యార్థి కాంగ్రెసు అధ్వర్యాన జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన గాంధీజయంత్యుత్సవానికి శ్రీ విన్నకోట ధర్మారావునాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ నాయుడు నాగేశ్వరరావు సభను ప్రారంభించారు. సర్వశ్రీ కొడాలి ఆంజనేయులు, పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రి, సి. ఎల్. నరసయ్య, లంకపల్లి వెంకట్రామయ్య, విన్నకోట రామలింగం మాట్లాడారు.

సర్వోదయం వారు సూత్రయజ్ఞం జరిపారు.

కంకిపాడు

కంకిపాడు, అక్టోబరు 7 — బాపూజీ శతజయంత్యుత్సవం సందర్భంగా కంకిపాడు గ్రామ కాంగ్రెసు అధ్వర్యాన శ్రీ తన్నీరు లక్ష్మయ్యనాయుడు అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది శ్రీ చెన్నం సూరయ్య పాడ్కు గేటుకు ప్రారంభోత్సవం చేశారు. శాసన సభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు పతాకావిష్కరణ జరిపారు. శ్రీ కనకమేడల వెంకట్రామయ్య సభను ప్రారంభించారు. డాక్టరు ఎం. పాండురావు. శ్రీ యెండూరి వెంకటేశ్వరరావు. కాసనేని ప్రభృతులు ఉపన్యసించారు. శ్రీ యర్రపోతు పాపారావు వందన సమర్పణం కావించారు. పిల్లలకు మిఠాయి పేదలకు అన్నదానం కావించారు.

చల్లపల్లి

చల్లపల్లి, అక్టోబరు 7— ఇక్కడి భాదీ గ్రామీణ పరిశ్రమలబోర్డు కార్యాలయంలో గాంధీ శతజయంతోత్సవం జరిపారు. దానిలో లోకల్‌లైబ్రరీ బ్రాంచి గ్రంథాలయం ఆధ్వర్యాన వయోజనవిద్య. బేసిక్ విద్యావిధానం గురించి ఉపన్యసించారు. గాంధిజీ పారస్త్యాన్ని పొదో అల్పమును ప్రదర్శించారు

గుంటూరు

గుంటూరులో క్షేత్రప్రచార విభాగంవారి ఆధ్వర్యాన అక్టోబర్ 2 వ తేదీన గాంధీ జయంతి జరిగింది శ్రీరాములు ఈ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ యుతులు ఇడైపూడి రాదాకృష్ణమూర్తి, పింజమూరి పాటి వెంకటేశ్వర్లు తొలుత స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ జాలాది వెంకటరత్నం చివరిలో వందన సమర్పణం చేశారు.

అన్నవరం

శంఖవరం, అక్టోబరు 7— అన్నవరంలో హరిజన దినోత్సవం, గాంధి జయంతి వారోత్సవాలు జిల్లా హరిజన సేవా సంఘంవారి అధ్వర్యాన ప్రారంభమయాయి సంఘం కార్యదర్శి శ్రీ కె. శరగోపం జండా ప్రతిష్ఠాపన చేశారు. హరిజనవాడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు శంఖవరం సమితి ప్రెసిడెంటు శ్రీ వర్రా వెంకట నరసింహారావు అధ్యక్షత వహించారు శ్రీయుతులు సలాది పార్థసారథి శరగోపం, ఫణిశాస్త్రి ఉపన్యసించారు.

శంఖవరం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. ఎస్. ప్రకాశరావు తగు సహాయం చేస్తామని హరిజనులకు వాగ్దానం చేశారు. శంఖవరం బ్లాకు సహాయ పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ టూసారపు వెంకటరమణరావు వందన సమర్పణం చేశారు.

అన్నవరం శ్రీ సత్యనారాయణస్వామి దేవస్థానం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ గంపా గోపాలరావు హరిజనులచే దేవాలయ ప్రవేశం కావించి. హరిజనులకు ఇతరులకు సహపంక్తి భోజనం ఏర్పాటు చేయించారు.

నరసరావుపేట

నరసరావుపేట, అక్టోబరు 7 — గాంధి జయంతి సందర్భంగా మొన్న పట్టణ వర్తక సంఘంవారు 15 బస్తాల బియ్యం వండి బీదలకు అన్నదానం చేశారు. హరిజనవాడలో శాసనమండలి సభ్యులు శ్రీ కాసు వెంగళరెడ్డి జండా ఎగురవేశారు. కళ్యాణి ట్రోకర్సు లారీ ఆఫీసునుంచి లారీల మీద మహాత్ముని చిత్రపటం వుంచి భజన సంకీర్తనలతో పెద్ద ఊరేగింపు జరిపారు.

కాళహస్తి

కాళహస్తి, అక్టోబరు 7— పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్వర్యాన శ్రీ సాయిబాబా మందిరంలో గాంధీ శతజయంత్యుత్సవం జరిగినది. బాపూజీ పూజానంతరం భగవద్గీత పారాయణం. బురాన్‌లోని కొన్ని అంశాలు, బైబిల్‌లో కొన్ని భాగాలను చదివారు. జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుడు శ్రీ ఎం. ఎస్. రావు బాపూజీ సేవా నిరతి జాతికి, దేశానికి చేసిన సేవలను వివరించారు.

కాకినాడ

కాకినాడ, అక్టోబరు 7—గాంధీ శత జయంత్యుత్సవం సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో మొన్న జిల్లాకాంగ్రెసు సభ్యులు, పురపాలక సంఘం సభ్యులు శ్రీ గంగాబత్తుల సత్యనారాయణమూర్తి కాంగ్రెసు కార్యకర్తల సభను ఏర్పాటు చేశారు శ్రీ సలాది పార్థసారథి సభను ప్రారంభించారు.

శ్రీ యర్ల అప్పయ్యశాస్త్రి అధ్యక్షత వహించిన ఈ సభలో శ్రీయుతులు పుట్టా వెంకటరమణమూర్తి. బోడే మల్లికార్జునరావు, మర్రపల్లిశాస్త్రి చింతా సుబ్బారావు, తల్లా ప్రగడ రామచంద్రరావు కాంగ్రెసు విస్తరను పటిష్ఠంచేయవలసిన అవశ్యకతను వివరించారు. శ్రీ కోడేఎల్లి హనుమంతరావు వందన సమర్పణం చేశారు.

విజయనగరం

విజయనగరం, అక్టోబరు 7— స్థానిక సర్వోదయమండలి, పొట్టి శ్రీరాములు సేవా సమితి వారి సంయుక్త అధ్వర్యాన మొన్న మిర్యాల బిల్డింగ్సులో గాంధిజీ శతజయంతిని జరిపారు. సభకు శ్రీ జి. ఎస్. ఎన్. రామమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వసంతరావు వెంకటరావు, చల్లఎల్లి బ్రహ్మజీ. ఎం. వి. ఎస్. ఆచారి ఉపన్యసించారు. శ్రీ రొంగలి బైరాగి వందన సమర్పణం చేశారు.

ఒంటివాడ అగ్రహారం, గాంధీసౌభాగ్య ఆశ్రమంలో కూడా గాంధీ జయంతి జరిగినది బడిపిల్లలకు మిఠాయి, గాంధీజీ చరిత్ర పుస్తకాలను పంచిపెట్టారు. లయన్సుక్లబ్బు వారు పిల్లలకు దుస్తులను పంచిపెట్టారు. బాలకు గాంధీజీ జీవిత చరిత్రను బుర్రకథగా చెప్పారు. ఆశ్రమ ధర్మకర్త శ్రీనివర్తి సుబ్బారావు వందన సమర్పణం చేశారు.

బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం, అక్టోబరు 7—గాంధి జయంతినాడు ఇక్కడి గిరిజా టాకీస్‌లో తొలిసారిగా బుచ్చిరెడ్డిపాలెం ఆదర్శ మహిళా మండలి కార్యాలయ భవన నిర్మాణ సహాయార్థం "సుడిగుండాలు" చలన చిత్రాన్ని రెండు ఆటలను ప్రదర్శించారు. ప్రఖ్యాత చలన చిత్ర దర్శకులు శ్రీ ఆదుర్తి సుబ్బారావు ఉచితంగా ప్రదర్శనకు విరాళాన్ను ఎంపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సమితి అధ్యక్షురు శ్రీ దొడ్ల లక్ష్మీనర్సారెడ్డి తమ కుటుంబంపేరు రు 1116 ల విరాళాన్ని ప్రకటించారు. ఈ చిత్రంలో నటించిన నటుడు రామమోహన్ ఆదర్శమహిళామండలికృషిని ఉగ్గడించారు. మహిళా మండలి సెక్రటరీ శ్రీమతి బెజవాడ అన్నపూర్ణమ్మ వందన సమర్పణంచేశారు. భవన నిర్మాణానికిలగిన విధులను సమకూర్చడంలో డాక్టరు వి సీతారామారావు, ఆయన సతి శ్రీమతి కృష్ణవేణమ్మ, దొడ్ల భూదేవమ్మ, ఇప్ప గుంట సుజాతమ్మ త్రీవమైనకృషి చేశారు. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, బ్లాకు జనసంబంధశాఖాధికారి, సమితి సిబ్బంది ఉత్సాహంగా కార్యనిర్వహణకు తోడ్పడ్డారు.

గీత కార్మికుల సంఘం

శ్రీకాకుళం, అక్టోబరు 7—శ్రీకాకుళం జిల్లా గీతకార్మిక సంఘం సమావేశం ఇక్కడి నీరాభవన్‌లో తొమ్మిదవ తేదీ ఉదయం పది గంటలకు శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న అధ్యక్షతన జరుగుతుంది.

గూడూరులో కీర్తిశేషుడు శ్రీ సీమిచంద్ దుగార్ సతీమణి శ్రీమతి రతన్ కవీర్‌బాయి తన భర్త పేరిట అయిదు వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న "బ్లడ్ బ్యాంకి"కి చెందిన దాన పత్రాన్ని గవర్నమెంటు మెడికల్ ఆఫీసరు డాక్టరు సి ఆర్. రెడ్డికి అందజేస్తున్న దృశ్యం

చోడవరం ప్రాంతంలో గంజి కేంద్రాలు

ప్రేమ సమాజంవారి కృషి

చోడవరం, అక్టోబరు 7— చోడవరం తాలూకాలో కరవు అధికంగాగల ప్రాంతాలలో ప్రేమసమాజం వారు గంజి కేంద్రాలను నిర్వహిస్తున్నట్టు తెలియవచ్చినది.

చోడవరం తహశీల్దారు శ్రీ కె. పార్థసారథి ద్వారా కేర్ సంస్థవారు సరఫరా చేస్తున్న గోధుమను వారు గంజికాచి పేదలకు పోస్తున్నారు.

డాక్టరు అయిలూరి కామేశ్వరశాస్త్రి, సర్పంచ్ శ్రీ కన్నూరు సింహాచలం నాయుడు శ్రీయుతులు సన్ని ఎర్రినాయుడు, పాయు ఎర్రినాయుడు, సుంకర సూర్యనారాయణ ప్రభృతులు ఇందుకు తోడ్పడుతున్నారు.

మొన్న నిరికాంలో వీరు గంజికేంద్రాన్ని తెరిచారు.

గోగాడ, కొత్తపల్లి, ఖండెవరం, వడ్డాది గ్రామాలలో కూడా గంజి కేంద్రాలను నిర్వహించడానికి చోడవరం ప్రేమ సమాజం గౌరవకార్యదర్శి శ్రీ ఆర్. వెంకయ్య కృషిచేస్తున్నారు.

జమ్మికుంటలో విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం

హుజూరాబాద్, అక్టోబరు 7— కరీంనగరం జిల్లా హుజూరాబాద్ తాలూకాకు చెందిన జమ్మికుంటకు ఇటీవల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షులు, శాసనసభ్యులు శ్రీకాకాని వెంకటరత్నం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ కె వి. నారాయణరెడ్డి వచ్చారు. వారికి హుజూరాబాద్ తాలూకాలో అనావృష్టి గురించి శ్రీయుతులు అన్నారెడ్డి, గోపాలరెడ్డి, కృష్ణారెడ్డి, జనార్దనరెడ్డి, నారాయణరెడ్డి, అయిరెడ్డి, భాజిరెడ్డి ప్రభృతులు వివరించారు.

జమ్మికుంట ఆదర్శ కళాశాల విద్యార్థి సంఘానికి శ్రీ కాకాని ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశానికి మంత్రి శ్రీ నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

కళాశాల వి వేదికను ప్రిన్సిపాల్ శ్రీ శ్రీపతిరంగనాథం సమర్పించారు. ఈ కింది వారు విద్యార్థి సంఘానికి ఎన్నికయారు :

ప్రెసిడెంటు : శ్రీ ఎ. వెంగ్రావు, వైస్—ప్రెసిడెంటు : శ్రీ జి. రాజశేఖరం. జనరల్ సెక్రటరీ : శ్రీ కె. తిరుపతిరెడ్డి, జాయింట్ సెక్రటరీ : శ్రీ కె జనార్దనరెడ్డి. సహాయదారు : శ్రీ బి. సి. హెచ్.నాగిరెడ్డి.

నర్సీపట్నం తాలూకా బియ్యం వర్తకుల సంఘం స్థాపన

నర్సీపట్నం, అక్టోబరు 7— విశాఖజిల్లా నర్సీపట్నం తాలూకా హోల్‌సేల్ రైస్ డీలర్సు అసోసియేషన్‌ను ఇటీవల స్థాపించారు.

వర్తకులు తమ సాధక బాధకాలను నర్సీపట్నం సబ్ కలక్టరుకు, తహశీల్దారుకు తెలియచేశారు. ఈ కింది సభ్యులతో కార్యవర్గాన్ని ఏర్పరచారు.

అధ్యక్షులు: శ్రీ పెట్టా ముత్యాలు, కార్యదర్శి. శ్రీ కేతవరపు రంగారావు, సహకార్యదర్శి: శ్రీ పూడా వీరభద్రం, గౌరవ కార్యదర్శి: శ్రీ ఎచ్చిగోళ్ళ రామమూర్తి.

కార్యవర్గం సభ్యులు; సర్వశ్రీ శేదారి శెట్టి మాణిక్యం ఎరిమి కామేశ్వరరావు, యెజ్జు రామారావు శీరం అప్పారావు.

జంషెడ్‌పూర్‌లో గురుజాడ అప్పారావు జయంతి

జంషెడ్‌పూర్, అక్టోబరు 7— ఇటీవల ఇక్కడి ఆంధ్ర విజ్ఞాన సమితి అధ్వర్యాన శ్రీ కోడుగంటి తిరుమలరావు అధ్యక్షతన మహాకవి గురుజాడ జయంతి జరిగినది శ్రీ రావి వెంకటబలం—శ్రీ పడుల కాళిదాసు ఉపన్యసించారు.

శ్రీ ఆయళ్ళ సత్యనారాయణమూర్తి, శ్రీ సి.ఎస్, ఎస్. మూర్తి "కన్యాశుల్కం" లోని రమ్యత చూపే దృశ్యాలను సోదాహరణంగా ప్రదర్శిస్తూ ప్రశంసించారు.

శ్రీ ముక్కామల విశ్వనాథం పాడగా, పూర్ణమగా కుమారి అన్నపూర్ణాదేవి అభినయించారు.

శ్రీ ఎ. రామారావు గురుజాడ జాడల గురించి వ్రాసిన వ్యాసాన్ని చదివారు.

కార్యదర్శి శ్రీ భాగవతుల శర్మ వందన సమర్పణం చేశారు.

కాకినాడలో కలప వ్యాపారుల సంఘం

కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబరు 7 — ఇటీవల ఇక్కడి శ్రీ కోదండరామ టింబరు డిపోలో కాకినాడ కలప వర్తకుల సర్వసభ్య సమావేశం జరిగినది

ఈ కింది వారిని ఏకగ్రీవంగా అధ్యక్ష, కార్యదర్శి, ట్రెజరరుగా ఎన్నుకొన్నారు: సర్వశ్రీ కాతా జనార్దనరావు, కత్తిక సుబ్బారావు నాళం వల్లయ్య.

ఈ కింది వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నారు : శ్రీయుతులు ఆర్. నరసింహం అయ్యరు, అవసిగడ్డ మీరాసాయిబు, అమ్మి రెడ్డి కోటేశ్వరరావు, పుడిత్తు మార్కండేశ్వరరావు, బొరుసుకృష్ణమూర్తి, ముషిని రాములు, దంగేటి సత్తిరాజు, సిహెచ్. భీమేశ్వరరావు

సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి, సంఘాన్ని స్థాపించడానికి కలప వర్తకులు శ్రీ ఆవనిగడ్డ ఆదినారాయణ, శ్రీ బొరుసు రామకృష్ణారావు విశేషంగా కృషిచేసి సభను జయప్రద మొనర్చారు.

కుటుంబ నియంత్రణకు బనగానిపల్లెలో కృషి

525 మందికి చికిత్సలు

కోవెలకుంట్ల, అక్టోబరు 7— ప్రభుత్వాదేశానుసారం కుటుంబ నియంత్రణ ఉద్యమం చేసే తలంపుతో గత నెలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాన్ని అనుసరించి బనగానిపల్లెలోని ప్రభుత్వం ఆసుపత్రిలో వని చేసే డాక్టరు ఎల్లకరనాయుడు, డాక్టరు దేవి, డాక్టరు శ్రీలత అనుపత్రిలో 491 వేసెక్టమీలు, 19 ట్యూబెక్టమీలు, 15 లూప్‌లను నిర్వహించారు.

ఉద్యమం విజయవంతం కావలెననే పట్టుదలతో డాక్టర్లచుట్టుప్రక్కల గ్రామాలలో ప్రచారం చేశారని తెలుస్తున్నది

తాలూకా ముఖ్య పట్టణాలలోవున్న అన్ని అనుపత్రులలోకి బనగానిపల్లెలో ఎక్కువ ఆపరేషన్లు జరిగినట్టు తెలుస్తున్నది.

మండపేట మునిసిపాలిటీ కార్యదర్శికి వీడ్కోలు

తాళ్ళపాలెం, అక్టోబరు 7— తూర్పు గోదావరి జిల్లా మండపేట పురపాలక సంఘం కార్యదర్శి శ్రీ వేదం వెంకట సుబ్బయ్య వాల్యూషన్ ఆఫీసరుగా ప్రమోషన్‌తో హైదరాబాద్ బదిలీ అయిన సందర్భంగా వీడ్కోలు చెబుతూ కొత్త కార్యదర్శిగా వదవీబాధ్యతలను స్వీకరించిన శ్రీ జి. రాజశేఖర గుప్తాకు స్వాగతం చెబుతూ పురపాలక సంఘం పాలకవర్గం వారు, ఉద్యోగులు సంయుక్తంగా పురపాలక సంఘం చైర్మన్ శ్రీ వేగుళ్ళ వీరరాజు అధ్యక్షతన ఇటీవల సభ జరిపారు.

వైస్—చైర్మన్ శ్రీ పాలచర పనస రామన్న, సభ్యులు శ్రీ వి సత్యనారాయణమూర్తి, మేనేజరు శ్రీ కె. చలపతిరావు మాట్లాడారు.

పురపాలక సంఘం బిల్డింగు ఇన్‌స్పెక్టరు టి వి. అప్పారావు కూడా ఉపన్యసించిన వీడవ కార్యదర్శి శ్రీ వేదం వెంకట సుబ్బయ్య, కొత్త కార్యదర్శి శ్రీ జి. రాజశేఖర గుప్తా ఉచితరీతిన సమాధానం చెప్పారు. వర్క్సు సూపరవైజరు శ్రీ ఎ.వి. సుబ్బారావు అభివందనలతో సభముగిసినది.

ఖమ్మంలో దొంగతనం

ఖమ్మం, అక్టోబరు 7— స్థానిక ప్రముఖులు శ్రీ కల్వకుంట్ల వెంకట చలమయ్య ఇంటిలోఇటీవలదొంగలు ప్రవేశించి ఇంటి యజమానిని, అతని భార్యను తీవ్రంగా కొట్టి భార్య మెడలోని గొలుసును త్రెంచుకొని రెండు పెట్టెలను ఎత్తుకొని పారిపోయారు.

తలుపు గోడ ప్రక్కన రంధ్రంచేసి ఆ రంధ్రంలో నుంచి గొళ్ళెంతీసి దొంగలు లోన ప్రవేశించారు.

చుట్టు ప్రక్కల వారందరి ఇండ్ల ముందర గొళ్ళెంను బయటనుంచి బిగించి ఎవరు వెంటనే సహాయానికి వచ్చే నీలు లేకుండా చేశారు.

సుమారు రెండు వేల రూపాయలవిలువగల నగలు, వస్తువులను అపహరించారని తెలుస్తున్నది.

గుంతకల్లు పట్టణ కాంగ్రెసు కమిటీ

శ్రీ ఎం. శివారెడ్డి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికలు

గుంతకల్లు, అక్టోబరు 7 — పట్టణ కాంగ్రెసు కార్యకర్తలు సమావేశమై, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ ఎం. శివారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యవర్గం సభ్యులను నియమించడానికి ప్రెసిడెంటుకు అధికారం ఇచ్చారు కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రెసిడెంటు ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

ఉపాధ్యక్షులు : శ్రీ పి బాలసుబ్బయ్య. డాక్టరు జె. తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి : శ్రీ ఎ ఆర్. మహాదేవ్, సహకార్యదర్శులు . శ్రీ ఆర్. గోవిందప్పశెట్టి. శ్రీ వి గోవిందరావు కోశాధికారి శ్రీ ఎస్, వానుదేవ్ గుప్తా.

కార్యవర్గసభ్యులు శ్రీయుతులుఆర్.సుబ్బారెడ్డి శింగంశెట్టిరంగయ్యవంకదారుపరమయ్యశెట్టి, టి ఎం.సి. నాగప్ప, ఎస్.విలక్ష్మన్న, ఎస్.వి. ఆంజనేయులు, బి చిన్నలీమన్న, డాక్టరు ఆర్. విశ్వం, వై. లక్ష్మీనరసయ్య, జక్కా నారాయణప్ప బి. జయరామిరెడ్డి, టి.ఎం. జక్కన్న, తాటాకుల నాగప్ప, పి. అప్పారావు, ఎం. విజయకుమార్, వి. హనుమంతయ్యశెట్టి, ఎ.వి రామయ్య, వి. సత్యనారాయణశెట్టి

అమలాపురం : సమితి స్థోర్సుకు ఇటీవల ఎన్నికలు జరిగాయి.

మొత్తం 11 స్థానాలలో ఉపాధ్యాయులకు పోటీ లేకుండా అయిదు స్థానాలు వచ్చాయి ఒక స్థానానికి పోటీ జరిగినది ఉపాధ్యాయ అభ్యర్థి శ్రీ ఎం. నారాయణమూర్తి విజయాన్ని సాధించారు. అధ్యక్షులుగా బి. డి. ఓ శ్రీ పి. ఎల్. వరప్రసాద్, కార్యదర్శిగా శ్రీ కె. కామేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ జి. రంగనాయకులు ఎన్నికయారు.

ఆకాశవాణి

బుధవారం అక్టోబర్ 9

విజయవాడ

357. మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పాలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్‌వలె, 7 45 హిందీపాఠం 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం. 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానికప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు,6.15వాద్యబృందం.6.45 వెలుగుపాట, 7.00 తెలుగులోవార్తలు. 7.15 పంటసీమలు, 7.45 సుద్ధ సంగీత 8.00 తీరనికోరిక, 8.30 చిత్రతరంగిణి, 9.00ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణ మన్ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని 6.40ఆంగ్లంలోవార్తలు, 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.45 సంకీర్తనం, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలోవార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1 40 చిత్రసీమ 1.50 తెలుగులోవార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు. 6.25 ముఖ్యప్రకటనలు విరామసంగీతం. 6.30 వ్యావసాయిక విషయాలు. 7.00 తెలుగులో వార్తలు, 7.15 వెలుగుబాట, 7.30చిత్రసీమ. 7.45 ప్రసంగం సురభి నరసింహం, 8.00 తీరని కోరిక 9.00 ఆంగ్లంలోవార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.30 అంగ్లంలో వార్తలు, 10.40 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 చిత్రపటేసే, 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగంసంగీత్, సా॥ 5.50 సుగం సంగీత్, 8.45 జానపద గేయాలు 9.00 చిత్రపటేసే, 9.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం,మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ. 6.40 ఆంగ్లంలోవార్తలు, 7.10 గాంధి చింతనై, 7.30 పామూలై, 8.15 ఎమ్.ఎస్ రచనలు గాత్రం, 8.40 చిత్రగానం, 10.30 మధుర గీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.30 వ్యావసాయిక గోష్ఠి, 1.45 చిత్రగానం, సా॥ 5.30 సంగీత పాఠం, 6.00 విరామ సంగీతం. 6.15 కార్యక్రమ వివరణ, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 నాటిక, 8.38 మెల్లిపై. 9.00 ఆంగ్లంలో వార్తలు, 11.00 జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం,మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు 7.15 సంగీత మంజరి, 7.30 మద్రాసు ఎ వలె, 8.00 ఆంగ్లంలోవార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.05 మద్రాసు ఎ వలె, 6.30 వళ్ళరిపై—నాటిక, 7.00 తెలుగులోవార్తలు,7.15సంగీతమంజరి, 7.30 చిత్రగానం, 9.00 ఆంగ్లంలోవార్తలు. 9.15ఢిల్లీనుంచి రిలే, 10.10 వాతావరణ సూచన. జన గణ మన, ప్రసార సమాప్తి.

పల్లెలు : బస్తీలు

తిరుపతి : ఇటీవల తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం సందర్భంగా తిరుమల కళ్యాణకట్ట వంశపారంపర్యదర్శకర్త శ్రీ ఏ. శివరామయ్య బంగారు గొడుగును రథంపై వుంచే కార్యక్రమం జరిగినది. ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ కమిషనరు శ్రీ వాసుదేవరావు బంగారు గొడుగుకు ప్రారంభోత్సవం జరిపారు. దేవస్థానం బోర్డు అధ్యక్షులు శ్రీ పి. ఎస్. అప్పారావు, తదితరులు ఉత్సవం కార్యక్రమంలో పాల్గొని జయప్రదం కావించారు.

దువ్వూరు : బుచ్చిరెడ్డిపాలెం సమితికి చెందిన దువ్వూరులో మొన్న "ఆంధ్ర ఫ్రెండ్స్ అసోసియేషన్" అధ్వర్యాన "పెండింగ్ ఫైల్", "అసమర్థులు" నాటికలు, నాట్యప్రదర్శనలు, మోరో యాక్షన్లు జరిగాయి, ఈ కార్యక్రమానికి శ్రీ కె వెంకటసుబ్బయ్య దర్శకత్వం వహించారు. శ్రీయుతులు ఎం. చంద్రశేఖరమూర్తి, ఎం. రామచంద్రయ్య, కె. వి. శేషయ్య, జె. చంద్రశేఖరరెడ్డి కె. దశరథరామరెడ్డి కె వెంకటేశ్వర్లు, చీఫ్ ఆఫీసర్ మొదలయినవారు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేశారు.

పిఠాపురం : ఇక్కడకు సమీపాన ఉన్న జల్లూరులో కెట్టిబిజీడు సంఘం వారు పిఠాపురం పెదిరెడ్డి రాజు బృందం బుర్రకథ దగ్గిన్ని ఇటీవల సన్మానించారు. ఈ బృందంలో హాస్యంచెప్పే శ్రీ పెదిరెడ్డి రాజుకు "హాస్య నటశేఖర" బిరుదుప్రదానం చేస్తూ "సువర్ణహస్త కంకణం" ఇచ్చి సన్మానించారు. ఈ సభకు శాసన సభ్యులు శ్రీ యాళ్ళ సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ ఎం వి. సంస్థకు సదస్సులకు స్వాగతం పలికారు. సర్వశ్రీ జ్ఞానానందకవి. భాదన్, ప్రేమానందం, వి.ఎస్. దేవానందం, హెచ్ ఎ

"కాశ్మీర్ ప్రజల భవితవ్యం భారత్‌తో ముడివడివున్నది"

ప్రపంచంలోని ఏ శక్తి దానిని విచ్ఛిన్నం చేయలేదని శ్రీ సాదిక్ స్పష్టీకరణ

శాసనసభలో పాల్గొనవలసిందిగా షేక్ అబ్దుల్లా పంపిన ఆహ్వానానికి తిరస్కృతి

జమ్మూ, అక్టోబరు 7—

జమ్మూ, కాశ్మీర్ ప్రజల భవితవ్యం ఇండియాతో ముడివడి వున్నదని, ప్రపంచంలోని ఏ శక్తి కూడా దానిని వేరుచేయ లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జి ఎమ్ సాదిక్ నిన్న ఉద్ఘాటించారు

ఇక్కడ నిన్న జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో శ్రీ సాదిక్ ప్రసంగిస్తూ, షేక్ అబ్దుల్లా పంతంబిశ్రకి సంబంధించిన దైనప్పటికీ, జాతీయ సమస్యను ఏర్పాటు చేయడం ద్వారా ఇండియాతో కాశ్మీర్ సంబంధాన్ని మూర్ఖ జారలని, గతరెండు దశాబ్దాల చరిత్రను కూడా ఆయన తారుమారు చేయజాలరని స్పష్టం చేశారు.

శ్రీ సాదిక్ ఇంకా ఇలా అన్నారు "మనది ప్రజాస్వామ్య బద్ధమైన రాజ్యాంగం. దీనికింద ప్రతి పౌరుడికి అన్ని విధాలా స్వేచ్ఛ వున్నది. అట్టి స్వేచ్ఛా జీవనం ప్రజలలో సహనాన్ని పెంచి. దేశ సమగ్రతను పరిరక్షించేటట్టు చేయగలదు.

గత 1947 నుంచి షేక్ అబ్దుల్లా కొన్ని సిద్ధాంతాలను, మౌలిక విధానాలను ప్రతిపాదిస్తున్నారని. అవి చరిత్రలో భాగంగా మిగిలిపోయాయని, ప్రగతి పథాన్ని తిరిగి 1953 స్థాయిని వెనుకకు మరల్చడం సాధ్యం కాదని శ్రీ సాదిక్ స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రధాన మంత్రి పదవి నుంచి 1953 ఏప్రిల్‌లో షేక్ అబ్దుల్లాను తొలగించి, అరెస్టు జేయడం జరిగింది) కాశ్మీర్ భవితవ్యం సమస్య ఎప్పుడో పరిష్కారమైనదని. దాని విషయమై ఎట్టి సంప్రతింపులకు తావులేదని శ్రీ సాదిక్ స్పష్టీకరించారు.

"రాష్ట్ర ప్రజల పదస్సులో పాల్గొన తలపెంచిగా తనకు షేక్ అబ్దుల్లా పంపిన ఆహ్వానం గురించి ప్రస్తావించి, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించడానికి తగిన మార్గాలను అన్వేషించడానికి ఆ పదస్సును ఏర్పాటు చేసి వున్నట్లయితే తాను తప్పక పదస్సులో పాల్గొని వుండేవాడినని అన్నారు. ఇప్పటికే పరిష్కారం జరిగిన సమస్యను తిరిగి తోడడానికి ఉద్దేశించిన ఆ పదస్సుకు తాను హాజరు కాలేమని కూడా ఆయన స్పష్టంచేశారు.

చెరకు రైతుల మహాసభ

20 వ తేదీన విజయవాడలో కేంద్రమంత్రిచే ప్రారంభం

విజయవాడ, అక్టోబర్ 7—విజయవాడలో 20 వ తేదీన జరగనున్న ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదారుల మహాసభకు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే ప్రారంభోత్సవం చేస్తారు.

చెరకు ఉత్పత్తి రాష్ట్ర సలహా సంఘం సభ్యుడు శ్రీ ఎం. పద్మనాభరావు నేడొక ప్రకటన ద్వారా ఈ విషయాన్ని వెల్లడిస్తూ రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి మహాసభకు అధ్యక్షత వహించగలరని తెలియజేశారు.

అక్టోబర్ 20వ తేదీ ఉదయం 8 గంటలకు ఇక్కడ రైస్‌మిల్లర్ల అసోసియేషన్ హాలులో జరగనున్న విషయ నిర్ణయసంఘ సమావేశానికి హాజరు కావలసిందిగా చెరకు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులందరిని ఆయన కోరారు.

పొన్నూరు దగ్గర బస్సుదగం

విజయవాడ, అక్టోబరు 7— మునివల్లె-పొన్నూరు మధ్య తిరిగే ఒక సిటీ బస్సు ఇటీవల మునివల్లెలో అగ్ని ప్రమాదం వల్ల పూర్తిగా భస్మమయినట్టు ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

పోలీసులు దీనిని సమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

అగ్ని ప్రమాదం కారణాలు సరిగా తెలియడంలేదు. సంతుటన గురించి అనేక రకాలుగా చెప్పుకుంటున్నారు.



రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ హైదరాబాద్ వచ్చినప్పుడు గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మిస్ పద్మజనాయుడు, శ్రీ వి బి రాజు, శ్రీ డి ఎస్ రెడ్డి ప్రభృతులు స్వాగత మిచ్చారు

క్రీడాభిరామం

డేవిస్ కప్ టెన్నిస్‌లో ఇండియా ఆధిక్యం

ఇంటర్‌జోన్ సెమీఫైనల్‌లో పశ్చిమ జర్మనీ జట్టును ఓడించి ఫైనల్స్‌కు రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 —

ఇక్కడ నిన్న జరిగిన సెమీఫైనల్స్‌లో ఇండియా జట్టు 3-2 స్కోరుతో పశ్చిమ జర్మనీని ఓడించి, డేవిస్ కప్ టెన్నిస్ ఇంటర్‌జోన్ ఫైనల్‌కు చేరుకొన్నది.

ఫైనల్‌లో ఇండియాజట్టు అమెరికాపై పాల్గొంటుంది.

మొదటి రివర్స్ సింగిల్స్‌లో భారతీయ ఆటగాడు రామనాథన్ కృష్ణన్ 6-2, 7-5, 6-3 స్కోరుతో పశ్చిమ జర్మనీ ఆటగాడు ఇంగోఇండింగ్‌పై తనవిజయాన్ని సాధించాడు. దీనితో ఇండియాకు 3-1తో అధిక్యం లభించింది.

కాని ఆఖరి సింగిల్స్‌లో పశ్చిమ జర్మనీ ఆటగాడు విల్హెల్మ్ బ్రంగ్‌స్టే 1-6, 4-6, 7-5, 6-4, 6-3 స్కోరుతో క్రేమ్‌జిక్ జాత్‌పై గెలుపొందాడు.

కృష్ణన్ విన్నటి ఆటలో అద్వితీయ మయిన ప్రతిభను ప్రదర్శించాడు.

సుమారు నాలుగువేలమంది క్రీడాభిమానులు ఈ ఆటను అత్యంతాశక్తితో తిలకించారు, ఇండియా ఆటగాళ్ళ అద్వితీయ ప్రతిభ అందరిని ఆకట్టుకున్నది.

స్కోరు వివరాలు: వజీర్ సుల్తాన్ కోల్ట్స్ (మొదటి ఇన్నింగ్స్) గవాస్కర్ రవాట్ 54, ఎ.ఎ.ఎస్. అసీఫ్ 49, కళ్యాణ్ ఘోష్ 37, లక్ష్మణ్ సింగ్ 23, ఎస్. అమర్‌నాథ్ నాటౌట్ 0, అంబర్‌రాయ్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు 8, మొత్తం 4 వికెట్లకు 181 పరుగులు, వికెట్ల పతనం: 1-82, 2-141, 3-159, 4-175.

బౌలింగ్. హబీబ్‌ఖాన్ 20 4-3-53-1, నగేష్ హమ్మద 11-2-25-0, జయసింహ 15-6-28-1 పటౌడీ 2-1-2-0, ముంతాజ్ కాస్సన్ 16-5-34-1, మూర్తుజా అలీబేగ్ -0-8-0.

హైదరాబాద్ XI పై వజీర్ సుల్తాన్ కోల్ట్స్ విజయం

మొయినుద్దౌలా క్రికెట్ ఫలితాలు

హైదరాబాద్, అక్టోబర్ 7 — ఇక్కడ లాల్‌బహదూర్ స్టేడియంలో నిన్న జరిగిన మొయినుద్దౌలా "గోల్డ్ కప్ ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ ఓపెనింగ్ మ్యాచ్‌లో వజీర్ సుల్తాన్ కోల్ట్స్ జట్టు హైదరాబాద్ XI జట్టుపై గెలుపొందింది.

మొన్న టి విరామం తరువాత నిలిపివేయబడిన ఆటను నిన్న మధ్యాహ్నం 2.45 గంటలకు మాత్రమే తిరిగి ప్రారంభించారు. నిన్న తిరిగి వర్షం కురవడం వల్ల 27 నిమిషాలపేపు ఆట నిలిపివేయబడింది

మొన్న 28 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్న కళ్యాణ్ ఘోష్ నిన్న 37 పరుగుల స్కోరుకు చేరుకున్నాడు.

రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ మెక్సికో ప్రయాణం

న్యూఢిల్లీ అక్టోబర్ 7—మెక్సికోలో జరగనున్న లింపిక్ గేమ్స్‌కు తిలకించడానికి అలిండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు, రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ మెక్సికోవెళ్ళే బృందం నిన్న బొంబాయి వెళ్ళారు. అక్కడ నుంచి ఆయన మెక్సికో వెడతారు. పదవ తేదీన ఆయన మెక్సికో నగరం చేరుకుంటారు.

ఒలింపిక్ గేమ్స్ ఎరీనాలకువిగా ప్రభుత్వం నామినేట్ చేసిన పాటియాలాలోని జాతీయ క్రీడా సంస్థ అధ్యక్షుడు శ్రీ రామ్‌సింగ్ మీర్జా నేడు ఢిల్లీనుంచి మెక్సికోకు బయలు దేరుతారు.

డాక్టర్ లోహియా వారోత్సవం

'ఆంధ్రజ్యోతి' ప్రతినిధి.

హైదరాబాద్, అక్టోబర్ 7— డాక్టర్ లోహియా సిద్ధాంతాల ప్రచారానికి రాష్ట్ర సంయుక్త సోషలిస్టు పార్టీ ఈ నెల 12 నుంచి 19 వ తేదీ వరకు లోహియా వారోత్సవాన్ని నిర్వహించనున్నది.

ఈ వారంలో రాష్ట్ర పార్టీ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలు, ప్రదర్శనలు జరుపుతారు. డాక్టర్ లోహియా సాహిత్యం అమ్మకం. పంపిణీ కూడా చేస్తారు.

క్రీడాకారులకు సన్మానం

ఆంధ్ర బాల్‌బాడ్మింటన్ సంఘం కార్యవర్గం నిర్ణయం

గుడివాడ, అక్టోబరు 7— ఆంధ్ర బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిన్న మధ్యాహ్నం స్థానిక గుడివాడ క్లబ్‌లో జరిగింది.

శ్రీ వి. చంద్రశేఖరరావు అధ్యక్షత వహించారు. శ్రీ వి. రామమోహనరావు, మరి అయిదుగురు సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

14 వ రాష్ట్ర చాంపియన్‌షిప్‌ను జగయ్యపేటలో శ్రీ రాజా రంగారావు బోయర్ క్లబ్ నిర్వహించగలదని క్లబ్ తరపున ప్రెసిడెంట్ శ్రీ కె వి. రాజారావు తమ సంసిద్ధతను వెలిబుచ్చగా, కార్యవర్గం అందుకు అంగీకరించింది.

సెలెక్షన్ కమిటీకి తీసుకుంటివారివివిధ చేశారు: అధ్యక్షుడు ఎస్సీ ఆఫ్ ఇండియా సభ్యులు, కార్యదర్శి ఎస్సీ ఆఫ్ ఇండియా సభ్యులు, హోస్ అసోసియేషన్, శ్రీ కె. రాజారావు, శ్రీ పి. బాలకృష్ణ (వైస్ ప్రెసిడెంట్).

ఈ క్రింది వారులు క్రీడాకారులను సన్మానించాలని తీర్మానించారు: పి. శ్రీరామూరావు (ఏలూరు), కె. వి. రాజారావు (జగయ్యపేట), ఎ. మన్మథరావు (విజయవాడ), కె. రాజారావు (బందరు), ఆర్. పార్థసారథి (విజయవాడ).

టికెట్ తనిఖీ సిబ్బందికి విద్యార్థుల తోడ్పాటు

హైదరాబాద్, అక్టోబర్ 7— గత అయిదు నెలల కాలంలోను రైల్వే టికెట్ తనిఖీ సిబ్బందికి సహాయంచేస్తూ అదనపు రైల్వే టార్జీలకింద రెండు లక్షలు వసూలు చేయడానికి దక్షిణ మధ్య రైల్వేకి విద్యార్థుల తోడ్పడినట్టు తెలుస్తున్నది.

రైల్వే వినియోగదారుల సమాలోచన సంఘం సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ స్వామినాథన్ ప్రసంగిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందనాల మేరకు దక్షిణ మధ్య రైల్వే సంపాదించగలదని పేర్కొన్నారు.

ఎర్రకుల సౌకర్యార్థం సికింద్రాబాద్. బొంబాయిల మధ్య కొత్త సర్వీసు ప్రారంభించనున్నట్టు ఆయన చెప్పారు.

ఫైరింగ్ సమ్మెవల్ల ఏర్పడిన చిక్కులను అధిగమించినట్టు, ఇప్పుడు శక్తివంతంగా పనిచేస్తున్నట్టు ఆయనచెప్పారు.

'వేదనరక్ భూషణ్'

శ్రీ కోరాడ నరసింహారావుకు ఢిల్లీలో బిరుద ప్రదానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 — సుప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులు శ్రీ కోరాడ నరసింహారావుకు ఇటీవల ఇక్కడ రక్షణ శాఖవారు "వేదనరక్ భూషణ్" బిరుదును ప్రదానంచేసి రు 1,500 ల నగదును బహూకరించి సన్మానించారు.

ఇండియాలో అరుగురు ప్రసిద్ధులను జరిగిన ఇట్టి గౌరవంలో ఆంధ్రుల తరపున ఈ బహుమతి శ్రీ నరసింహారావుకు లభించినది

శ్రీ కోరాడ నరసింహారావు తన బృందంతో అనేక వ్యయప్రయాసల కోర్చి భారత సరిహద్దులకు అయిదు సార్లు వెళ్ళి జవానుల వినోదార్థం కూచిపూడి నృత్య ప్రదర్శన లిచ్చారు. అందుకు గుర్తింపుగానే ఈ బహుమతి ఈ సన్మానం జరిగినది.

వరంగల్ పాల సరఫరా పథకం

డిసెంబర్‌లో ప్రారంభించనున్నట్టు డాక్టర్ సి కృష్ణారావు వెల్లడి

వరంగల్, అక్టోబర్ 7— వరంగల్‌లో పాల సరఫరా పథకం ప్రారంభించనున్నట్టు పశు సంవర్ధక శాఖ డైరెక్టర్, పాల కమిషనర్ డాక్టర్ సి. కృష్ణారావు ప్రకటించారు.

ఇటీవల ఈ పట్టణం సందర్శించిన శ్రీ కృష్ణారావు, డిసెంబరు నుంచి పాల పథకం ప్రారంభిస్తామని వెల్లడించారు. అయిదు వేల లీటర్లు పట్టగలిగిన కూలర్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.

1970 నాటికి పూర్తిగా పంచి సద్వినియోగపరచిన వరంగల్ పాలసరఫరా ప్రాజెక్టులో ఇది ఒక భాగమని శ్రీ కృష్ణారావు చెప్పారు.

జిల్లాలో పశుసంపద కొరత తీర్చడానికి ప్రయత్నం చేసి గలిగినంత చేస్తుందని ఆయన అన్నారు.

పాల ప్రాజెక్టు వివిధ కార్యక్రమాలను ఆయన వివరించారు.

హైదరాబాద్‌లో ఎగుమతులు, దిగుమతుల కంట్రోల్ ఆఫీస్ ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7—మొన్నటినుంచి హైదరాబాద్‌లో ఎగుమతి, దిగుమతులపై కంట్రోలు ఆఫీసు పనిచేయడం ప్రారంభించింది

ఈ ఆఫీసు ప్రధాన అధికారి దిప్యూటీ చీఫ్ కంట్రోలరు. ఆయనకు శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలు మినహాయించి ఆంధ్రప్రదేశ్ అంతా ఆయన అజమాయిషీలో వుంటుంది

ఈ ఆరు జిల్లాలు విశాఖపట్టణంలోని ఎగుమతులు దిగుమతుల కంట్రోలర్ అజమాయిషీలో వున్నాయి.

పణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబరు 7—

పండి 1 కిలోగ్రాం	570.00
10 గ్రాములు	5.00
కొబ్బరికాయలు (1000)	
విజయవాడలో	390.00
పాలకొల్లులో	380.00
అమలాపురంలో	370.00
ధాన్యం (కొత్తవి)	
అక్కుడ్లు	51.50
నెంబర్లు	58.00
బియ్యం (కొత్తవి)	
అక్కుడ్లు	107.00
నెంబర్లు	121.00
అపరాలు	
కందులు	110.00
మినుములు	115.00
పెసలు	103.00
శనగలు	95.00
వేరుశనగ నూనె	369.50

మద్రాసు

మద్రాసు, అక్టోబరు 7—(టపెనింగ్)

వేరుశనగపప్పు	143.00
వేరుశనగ నూనె	360.00
వేరుశనగ పిండి	40.00
ఆముదం నూనె	285.00

బాపట్లలో శ్రీ సింగరాజు నాగభూషణరావు కాలధర్మం

బాపట్ల, అక్టోబరు 7— ఇటీవల ఇక్కడ శ్రీ సింగరాజు నాగభూషణరావు కాలధర్మం చెందారు. ఈయన స్థానిక మునిసిపల్ హైస్కూలు రిటైర్డు హెడ్మాష్టరు వయస్సు 76 సంవత్సరాలు

ఈయన చాల సంవత్సరాలు బాపట్ల కోపరేటివ్ బ్యాంకి అధ్యక్షులుగా వ్యవహరించారు. అట్టుస్సైన్సు కాలేజీకి పదివేల రూపాయలను ఓరాళ మిచ్చారు.

ఈయనకు భార్య, దత్తపుత్రుడు, దత్తపుత్రిక వున్నారు

బిల్డింగు — అద్దెకు

విజయవాడ టౌనులో — ముఖ్య వ్యాపార కేంద్రములో — 3 అంతస్తుల కొత్త బిల్డింగు పూర్తిగాగాని, విడివిడిగా గాని అద్దెకు ఇవ్వబడును. రెండు రోడ్ల కార్నరులో, చారశాలమైన గాలి, వెలుతురు కలిగి, ఆంధ్రా బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు, S.R.M.T., T.V.S., M.G.Bros. ఇంకా ప్రముఖ లారీ, రైల్వే బుకింగ్ ఆఫీసులకు అతి దేనువలో నున్నది. బ్యాంకులకు, ఆఫీసులకు, మెడికల్ కన్సర్నుకు లారీ ట్రాన్సుపోర్టు కంపెనీలకు, గోదాములకు మిక్కిలి అనుకూలమైనది. (ప్రతి అంతస్తు విస్తీర్ణము సుమారు 3,500 చ॥అ.)

వివరములకు: శ్రీ గిరిజావాణీ పబ్లిషర్సు, విజయవాడ—1. (ఫోన్. 5875)

INDIA 1968-69 HELP FIGHT TB TB ASSOCIATION OF INDIA

అక్టోబరు 2 నుంచి కొత్త టి బి సీళ్ళ అమ్మకం

క్షయ వ్యాధిగ్రస్తులకు వివిధ విధాల సహాయం కోసమై కడచిన 18 ఏళ్ళనుంచి టి బి సీళ్ళ అమ్మకం ఉద్యమం, ప్రజలను స్వచ్ఛంద క్షయ నిరోధకోద్యమానికి పురికొల్పడానికి ప్రయత్నిస్తున్నది. ఈ ఉద్యమంలో దురుసుగా పాల్గొనేందుకు తాలూకా, గ్రామ స్థాయిలవరకు రాష్ట్ర జిల్లా క్షయ నిర్మూలన సంఘాలద్వారా జాతీయ స్థాయిలో జరిగే ఈ ఉద్యమం దేశ నలుదెసలా వ్యాపించవలసివుంది. ఈ ఉద్యమంలో పాల్గొనడానికి పేదలు, ధనికులు, గ్రామీణులు, నగరవాసులు — అందరికి ప్రధాన పాత్ర వున్నది.

ప్రతి వ్యక్తి పదిపైసల నీలును కొంటే రాష్ట్ర క్షయ నిర్మూలన సంఘాలు పేదలైన క్షయ వ్యాధిగ్రస్తులకు సహాయం చేయగలవు

టి బి. సీళ్ళను కొనండి; క్షయ నిరోధానికి సహాయపడండి.

హైదరాబాద్, రామ్‌కోటి, ఆంధ్రప్రదేశ్ క్షయ నిరోధక సంఘంవారివద్ద రాష్ట్ర లోని జిల్లా క్షయ నిరోధక సంఘాలవారివద్ద, ఆస్పత్రులవద్ద, శానిటోరియంల వద్ద, క్షయ ఆస్పత్రులవద్ద సీళ్ళు దొరుకుతాయి

తెలుసా?

మటుమాయమగుటకు ఒకే ఒక సారిడన్ 'రోష్' చాలును...

మీరు నవోత్సాహముతో వుంటారు!

పంటినొప్పి, ఒంటినొప్పి మరియు జలుబు నొప్పికి కూడ సారిడన్ ఉత్తమమైనది. సారిడన్ నొప్పిని పోగొట్టుటయే గాక, హాయి నవోత్సాహములను కూడ కలిగించును! పిల్లలకు ½ నుంచి ¼ బిళ్ళ వరకు మాత్రమే చాలును.

'రోష్' తయారు

ఏకైక దిగుమతిదారులు వాల్టాస్ లిమిటెడ్

ఇక్కడ కత్తిరించండి

ప్రవేశ పత్రము

లైఫ్‌బాయ్-మర్ఫీ బంతి ఎక్కడ పోటీ

ఆదికుటుంబంలో అందరికి ఉల్లాసకరమైన వినోదం ...ఆనందించదగిన పోటీ. లైఫ్‌బాయ్-మర్ఫీ 'బంతి ఎక్కడ పోటీ' చిత్రమును బాగా చూడండి, మీకు బంతికని పించదు—బంతి ఎక్కడుంది?

మీరు చేయవలసిందల్లా ఇంతే:

1. బంతి ఎక్కడ వున్నదని మీరు ఊహిస్తారో ఆ స్థానమునందు X ఈ గుర్తు పెట్టండి. ఈ X గుర్తులు ఎవరివి బంతి వుండే సరియైన స్థానమునందుంటాయో వారినుండి గెలుపుదారులు ఎంచబడతారు. 2. ఇప్పుడు, చదువుకొన ఆరోగ్యవంతంగా వుండే జనులకు ఎందుకు లైఫ్‌బాయ్ ముఖ్యంగా కావలెనో తెలుపుచూ ఈ చిత్రమునకు అనువైన శీర్షికను వ్రాయండి (పదివదమలకు మించకుండా వుండవలెను). 3. ఈ వాక్యమును పూర్తి చేయండి (10 పదములకు మించ కుండా) "నేను ఒక మర్ఫీ ట్రాన్సిస్టర్‌ను కలిగియుండవలెనని నా అభీష్టం, ఎందుకనగా...4. ప్రతి ప్రవేశపత్రము తోను రెండు లైఫ్‌బాయ్ కాగితపు సైమూతలను రూపిగా జతపరచవలెను.

ఈ షరతులను శ్రద్ధగా గమనించండి:

1. మీ ఇష్టమొచ్చినన్ని ప్రవేశపత్రములను పంపండి, అయితే, ప్రతి ప్రవేశపత్రములోను రెండు లైఫ్‌బాయ్ కాగితపు సైమూతలను మాగిన జత పరచవలెను. 2. మీ చేతను, పూర్తి రిచనామాన (ఇంగ్లీషులో అత్యుత్తమం) అత్యుత్తరంలో అందుక నియమించిన స్థానమున వ్రాయండి. 3. అన్ని ప్రవేశపత్రములను, 1968 డిసెంబర్ 31 శేషన వ్యాప్తమం 12 గంటలోగా చేరవట్టు 'లైఫ్‌బాయ్-మర్ఫీ కాంటెస్ట్' పోస్టు బాక్స్ నం. 959, బొంబాయి-1, ఈ రిచనామాన పంపవలెను. 4 ప్రవేశపత్రములైనా వర్షంలో పోయినా అందింపబడినా లేక చెదిరిపోయినా కంపెనీవారు బాధ్యతవహించరు. 5. ప్రవేశములు, రికార్డుకొరకు ఎన్నుకోబడిన వ్యక్తుల చేత తీర్చబడుతుంది. వారి నిర్ణయం అంతిమమైనది మరియు అర్హమైనవి. సరియైన స్థానమున గుర్తించి పోటీదారులకు బహుమానములు లభించును. ఎక్కువ మంది వ్యక్తులు సరియైన స్థానమున 'గుర్తి చేయడం, లైఫ్‌బాయ్ గురించి వ్రాసిన ఉత్తమ వాక్యమును బట్టి గెలుపొందారుగా నిర్ణయించబడుతుంది. ఉత్తర ప్రత్యుత్తరములు ఆశింపబడవు. 6. ఏ బహుమానమునకైనా ఒకరి కంటె ఎక్కువ మంది గెలుపొందినట్లయితే, పరస బహుమాన విధిన రొకటి గెలుపొందారులకు సమానంగా పంచబడును. 7. మొదటి, రెండవ, బహుమానములను గెలిచిన వారి పేర్లు ఈ పోటీ ముగింపు తేదీ తరువాత రెండు మాసములోగా ప్రచురణ చిత్ర పత్రికలలో ప్రచురింపబడును. గెలుపొందినందరికి పోస్టు ద్వారా తెలుపబడును. 8. హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ మరియు మర్ఫీ ఇండియా లిమిటెడ్ వారి ఉద్యోగులు, వారి ఆధ్వర్యములోగల ఏజెంట్ల ఉద్యోగులు మరియు వారి కుటుంబములు తప్ప భారతదేశ నివాసులందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చును. 9. ప్రవేశపత్రములు పంపబడిన తరువాత కేవలం కంపెనీ వారి ఏకైక నిర్ణయానుసారం పరిగణింపబడవచ్చును.

రూ. 30,000 మించిన విలువ గల మర్ఫీ ట్రాన్సిస్టర్లను గెలవండి!

■ 10 మొదటి బహుమానాలు...మర్ఫీ 'ముసాఫిర్' ■ 15 రెండవ బహుమానాలు...మర్ఫీ 'మినిమాస్టర్ 3'
■ 25 మూడవ బహుమానాలు...మర్ఫీ 'మిగ్-2' ■ 100 ప్రోత్సాహక బహుమానాలు...మర్ఫీ 'మున్నా'



ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సౌజన్యత



ఆరోగ్యానికి లైఫ్‌బాయ్

పేరు .....
చిరునామా .....
.....
వూరు..... రాష్ట్రం .....
చిత్రము గురించి లైఫ్‌బాయ్ శీర్షిక.....
పూర్తి చేయవలసిన వాక్యము "నేను మర్ఫీ ట్రాన్సిస్టర్‌ను కలిగియుండవలెనని నా అభీష్టం, ఎందుకనగా .....
.....

త్వరపడండి! నేడే పాల్గొనండి! ముగింపు తేదీ: 1968 డిసెంబర్ 31

ఇక్కడ కత్తిరించండి

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor Narla Venkateswara Rao.